# ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా బీపీ మిషన్ల పంపిణీ

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 26

కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి జన్మదినం (ఆగస్టు 27) పురస్కరించుకుని బుధవారం ముందస్తుగా సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా హృషికేశవరెడ్డి (లోమడ),చిన్నా (పులివెందుల) ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి బీపీ (బ్లడ్ ప్రెజర్) మిషన్లను పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ నాయకులు,వైద్య సిబ్బంది పాల్గొని ఎంపీ అవినాష్ రెడ్డికి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.?ఈ కార్యక్రమం లో తొండూరు మండల అధ్యక్షుడు వైఎస్ మదన్ మోహన్ రెడ్డి,?సింహాద్రిపురం మండల కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి,?పులివెందుల మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ చిన్నప్ప,?పులివెందుల మండల ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్,?నాయకులు దాసరి ఈశ్వరయ్య,లోమడ రాజబాబు,గంగరాజు, మహేష్, శ్రీకాంత్,భరత్,ప్రశాంత్ మరియు ?స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి (మెడికల్ కాలేజ్) డాక్టర్లు,డిప్యూటీ సూపరింటెండెంట్లు,నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి మహా కుంభాభిషేక మహోత్సవం

**-ఏపీ ఎన్జీవోల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం**

**-జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు పిలుపు**

కడప కదిలించే వార్త ఆగస్టు 26

దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరుగుతున్న మహా కుంభాభిషేక మహోత్సవాన్ని పురస్కరించుకుని కడప జిల్లా ఏపీ ఎన్జీవోస్ ఆధ్వర్యంలో భక్తులకు భోజన ఏర్పాట్లు చేశారు. ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ ఆమోదంతో ఈ నెల 24 నుండి 26వ తేదీ వరకు మూడు రోజుల పాటు స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులందరికీ మధ్యాహ్నం ఉచిత భోజన వసతి (అన్నదానం) కల్పించినట్లు జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు,అన్నమయ్య జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి, కడప జిల్లా సెక్రటరీ పి. నిత్యపూజయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిద్దయ్య తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బి. శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆలయానికి వచ్చే భక్తులందరూ అన్నప్రసాదాన్ని స్వీకరించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. భక్తులకు సేవ చేసుకునే ఈ మహత్తర అవకాశాన్ని శ్రీ వేంకటేశ్వర స్వామి తమకు ప్రసాదించిన అదృష్టంగా భావిస్తున్నామన్నారు.?ఇదే క్రమంలో ఉద్యోగుల సమస్యలపై ఆయన ప్రస్తావిస్తూ --- ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ఏపీ ఎన్జీవోస్ ఏపీ ఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు అలపర్తి విద్యాసాగర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.వి.రమణ లను ఈ నెలాఖరులోపు రాష్ట్ర ముఖ్యమంత్రి నీయులు నారా చంద్రబాబు నాయుడు చర్చలకు పిలవాలని ఆకాంక్షించారు. ఉద్యోగులు ఎంతోకాలంగా



ఎదురుచూస్తున్న పీఆర్సీ కమిటీని వెంటనే నియమించి, 30 శాతం ఐఆర్ , సరెండర్ లీవులు, అలాగే పెండింగ్‌లో ఉన్న 5 డీఏలలో కనీసం 2 డీఏలను మంజూరు చేసేలా ప్రభుత్వం సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కడప జిల్లా జాయింట్ సెక్రటరీలు పద్మనాభయ్య, రాజశేఖర్, ప్రొద్దుటూరు తాలూకా యూనిట్ కోశాధికారి సదాశివయ్య, రాయచోటి గృహ నిర్మాణ సంఘం ప్రెసిడెంట్ జయచంద్ర, పులివెందుల ఉద్యోగులు నరేష్, గంగ శేఖర్‌లతో పాటు జిల్లా, నగర కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వేదమంత్రోచ్చారణలతో సీతారాముల విగ్రహ ప్రతిష్ట

**సీతారాముల ఆశీస్సులు అందుకున్న వైసిపి నాయకులు**





సింహాద్రిపురం కదిలించే వార్త ఆగస్టు 26 సింహాద్రిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు బుధవారం అత్యంత శోభాయమానంగా భక్తిశ్రద్ధలతో వేదమంత్రోచ్చారణ మధ్య ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగాతొండూరు మండల అధ్యక్షులు వైయస్ మదన్ మోహన్ రెడ్డి , సింహాద్రిపురం మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోటూరు చిన్నప్ప , సింహాద్రిపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ . రామ మోహన్ రెడ్డి , ఎంపీటీసీ ముల్లా జాఫర్ , రిషికేశవరెడ్డి , నీలవర్ధన్ రెడ్డి లు హాజరై సీతారాముల పేద పండితులచే విశేష పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం వారు మాట్లాడుతూసింహాద్రిపురంలో సీతారాముల గుడి నిర్మాణమునకు మాజీముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్ రెడ్డి యొక్క సంపూర్ణ సహకారంతో నిర్మాణం పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నకేశవరెడ్డి, సురేష్, ఈశ్వరయ్య , రాజబాబు , మైనారిటీ నాయకులు ముల్లా ఖాదర్ వలీ, , ముల్లా బిలాల్ , నజీర్ , బహదూర్ సింహాద్రిపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ప్రధాని కార్యక్రమానికి ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్‌ఐటీ క్రీడా విద్యార్థులు

**-జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఆగస్టు 27న వీడియో కాన్ఫరెన్స్.. విద్యార్థులకు అరుదైన అవకాశం**

వేంపల్లె ఆగస్టు 26 (కదిలించే వార్త):

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో నిర్వహించనున్న ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొనే అవకాశం ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్‌ఐటీ క్రీడా విద్యార్థులకు లభించడం సంస్థకు గర్వకారణమని ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. విజయప్రకాష్ అన్నారు.మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది ఆగస్టు 29న జాతీయ క్రీడా దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఆగస్టు 27న దేశవ్యాప్తంగా సుమారు 1,600 ప్రాంతాల నుంచి పాల్గొనే 8 లక్షల మందికి పైగా యువతను ఉద్దేశించి ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా ప్రసంగించనున్నట్లు తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువ క్రీడాకారులను ఒకే జాతీయ వేదికపైకి తీసుకురావడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు.ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో ఆర్‌కే వ్యాలీ ట్రిపుల్‌ఐటీ క్రీడా విద్యార్థులకు అవకాశం లభించడం పట్ల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యార్థులు పాల్గొని క్రీడల పట్ల తమ అనుభవాలు, ఆసక్తి, భవిష్యత్ లక్ష్యాలను జాతీయ స్థాయిలో ప్రతిబింబించే అవకాశం పొందనున్నారని అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొనే విద్యార్థులతో డైరెక్టర్ ప్రొఫెసర్ విజయప్రకాష్ సమావేశమై దిశానిర్దేశం చేశారు. క్రమశిక్షణ, సమయపాలన, క్రీడాస్ఫూర్తి, ఆత్మవిశ్వాసంతో కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. ప్రధానమంత్రి స్థాయి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం విద్యార్థుల ప్రతిభకు గుర్తింపుతో పాటు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగడానికి స్ఫూర్తినిస్తుందని అన్నారు.విద్యతో పాటు క్రీడలకు సమాన



ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ట్రిపుల్‌ఐటీ చేస్తున్న కృషికి ఈ అవకాశం నిదర్శనమని అధికారులు పేర్కొన్నారు. జాతీయ స్థాయి కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొనడం ద్వారా ఇతర విద్యార్థుల్లోనూ క్రీడల పట్ల ఆసక్తి, ఉత్సాహం పెరుగుతుందని తెలిపారు.మై భారత్ అధికారులు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా యువతను ఒకే జాతీయ వేదికపైకి అనుసంధానించే ఈ కార్యక్రమం యువ క్రీడాకారులకు గొప్ప ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. ప్రధాని సందేశం ద్వారా యువత క్రీడలను కెరీర్‌గా ఎంచుకోవడంతో పాటు దేశ క్రీడా రంగ అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రిపుల్‌ఐటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ పెనుకొండ రవికుమార్, ఎన్ఎస్ఎస్ కార్యనిర్వహణ అధికారి డాక్టర్ డి. కోనప్ప, శారీరక విద్యా విభాగాధిపతి రమణారెడ్డి, క్యాంపస్ నిర్వహణ అధికారి ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం పరిమళించిన మహా మనీషి మదర్ థెరిసా

**-మానవ సేవయే మాధవ సేవగా భావించిన మహోన్నత మానవతా మూర్తి**

**- డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి**

వేంపల్లె ఆగస్టు 26 (కదిలించే వార్త):

మానవత్వం పరిమళించిన మహా మనీషి మదర్ థెరిసా అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి కొనియాడారు. బుధవారం వేంపల్లెలో కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో భారతరత్న, నోబెల్ బహుమతి గ్రహీత మదర్ థెరిసా 116వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ మానవ సేవయే మాధవ సేవగా భావించిన మహోన్నత మానవతావాది మదర్ థెరిసా అని అన్నారు. ప్రార్థించే పెదాల కంటే సేవ చేసే చేతులే మిన్న అని తన జీవితంతో నిరూపించారని పేర్కొన్నారు.కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం శాంతినగర్ కాలనీలు, నిరాశ్రయులు, భిక్షాటన చేసేవారి కోసం ప్రేమ్ నివాసాలు, అనాథ శిశువుల కోసం శిశు సదన్‌లను ఏర్పాటు చేసి సేవలందించారని తెలిపారు. నిరుపేదలు, అనాథల్లో భగవంతుడిని దర్శించిన మదర్ థెరిసా జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం, అనుసరణీయం, స్ఫూర్తిదాయకం, మార్గదర్శకమని అన్నారు.ఈ కార్యక్రమంలో తులసిరెడ్డి సతీమణి నర్రెడ్డి అలివేలమ్మ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, చిన్నకోట్ల నాగరాజు, ఐచర్ రమణ తదితరులు పాల్గొన్నారు.

### మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు

మిలాద్ ఉన్ నబీ పండుగ సందర్భంగా డాక్టర్ తులసిరెడ్డి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇస్లాం మత ప్రవక్త హజరత్ మహమ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాద్ ఉన్ నబీగా జరుపుకుంటారని తెలిపారు. ప్రవక్త బోధించిన శాంతి, దయ, సమానత్వం, మానవత్వం వంటి విలువలు అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

### ఓనం పండుగ శుభాకాంక్షలు

ఓనం పండుగ సందర్భంగా ప్రజలకు తులసిరెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. కేరళలో ఓనం పండుగను అత్యంత వైభవంగా జరుపుకుంటారని, ఇది ప్రధానంగా పంటల పండుగగా ప్రసిద్ధి చెందిందన్నారు. మలయాళీల నూతన సంవత్సరం ప్రారంభాన్ని సూచించే ఈ పండుగను బలి చక్రవర్తి గౌరవార్థం జరుపుకుంటారని తెలిపారు.



# వాంపల్లెచెరువులో శ్రీ వెంగమాంబ ఆలయ నిర్మాణానికి భూమిపూజ



బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 26 మండలంలోని రేకలకుంట పంచాయతీ వాంపల్లెచెరువు గ్రామంలో శ్రీ వెంగమాంబ నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కేటాయించిన రూ.40 లక్షల నిధులతో ఈ ఆలయ నిర్మాణాన్ని చేపట్టారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆశీస్సులతో, టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి సహకారంతో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కడప జిల్లా టీడీపీ ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మాలేపాటి సుబ్బారావు హాజరై ప్రత్యేక పూజలు చేసి ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామంలో ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌కు, టీటీడీ యాజమాన్యానికి, టీడీపీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తయితే గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మహా గురుకులంలో విలయతాండవం చేస్తున్న సమస్యలు

**-పట్టించుకోని జిల్లా అధికారులు**

**- ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్**




బ్రహ్మంగారిమఠం కదిలించే వార్త ఆగస్టు 26 మండల కేంద్రంలోని తోట్లపల్లి మహా గురుకులంలో విద్యార్థులు మౌలిక వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సమస్యలు విలయతాండవం చేస్తున్నా జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి పెద్దలపల్లి ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఆయన తోట్లపల్లి మహా గురుకులాన్ని సందర్శించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ, అట్టహాసంగా ప్రారంభించిన మహా గురుకులంలో రెండవ విద్యా సంవత్సరం పూర్తవుతున్నా వసతులు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని విమర్శించారు. పాఠశాలలో ఆర్ ఓ ప్లాంట్ లేకపోవడంతో తాగునీటికి తీవ్ర కొరత ఏర్పడిందన్నారు. మరుగుదొడ్లు అపరిశుభ్రంగా మారి, నీటి సరఫరా నిలిచిపోయినా ప్రిన్సిపల్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాత్రివేళల్లో తాగునీటి కోసం బయటకు వెళ్లేందుకు విషపురుగుల భయంతో విద్యార్థులు వణికిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### భోజన మెనూలో తీవ్ర అవకతవకలు

వార్డెన్, ప్రిన్సిపాల్ కలిసి విద్యార్థుల భోజన మెనూలో అవకతవకలకు పాల్పడుతున్నారని తెలిపారు. నిబంధనల ప్రకారం వారానికి ఒక్కో విద్యార్థికి రెండు సార్లు 360 గ్రాముల చికెన్ ఇవ్వాల్సి ఉండగా, కేవలం 120 గ్రాములు మాత్రమే ఇస్తూ మిగతా సొమ్మును స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. డైనింగ్ హాల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. హాస్టల్ నుంచి పాఠశాలకు వెళ్లే మార్గంలో చెక్ డ్యామ్ వాగు దాటే క్రమంలో విద్యార్థులు కిందపడి గాయపడుతున్నా అధికారులు స్పందించడం లేదన్నారు.

### పాత గురుకులాన్ని పునఃప్రారంభించాలి

పాత గురుకుల పాఠశాలలోని విద్యార్థులను హఠాత్తుగా మహా గురుకులానికి తరలించడం వల్ల సిబ్బంది, వర్కర్ల కొరత తీవ్రమైందన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించి, పాత గురుకులంలో చదివిన విద్యార్థులను తిరిగి అక్కడికే పంపి, ఆ పాఠశాలను యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. రెండు గురుకులాల్లోనూ తగిన మౌలిక వసతులు కల్పించాలని, లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గుడిమే సురేష్ కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు సుమంత్ కుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# పులివెందుల తాగునీటి ప్రాజెక్టుపై క్రెడిట్ చోరీ మానుకోవాలి

**- వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి సర్వోత్తమ్ రెడ్డి**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 26

పులివెందుల నియోజకవర్గంలో మెగా వాటర్ ప్రాజెక్టుకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం 'క్రెడిట్ చోరీ' రాజకీయాలు చేయడం మానుకోవాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సర్వోత్తమ్ రెడ్డి హితవు పలికారు.గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ 500 కోట్ల నిధులు కేటాయించి, కరోనా కష్టకాలంలోనూ నిరంతరాయంగా పనులు చేయించి దాదాపు 65 శాతం నుంచి 70 శాతం మేర ప్రాజెక్టును పూర్తి చేశారని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ ఏడాది కాలంలో ప్రాజెక్టును పూర్తిగా పక్కనపెట్టి, ఇప్పుడు కేవలం ట్యాంకులు, పైపులకు చిన్నపాటి కనెక్షన్లు ఇస్తూ తామే ప్రాజెక్టును తీసుకొచ్చినట్లు తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు.ఏడాది క్రితమే ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఈ విషయమై ఆధారాలతో సహా కూటమి ప్రభుత్వ క్రెడిట్ చోరీని బయటపెట్టారని గుర్తుచేశారు.గతంలో దివంగత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి ఎంపీగా ఉన్నప్పుడే అప్పటి ప్రధాని పి.వి.నరసింహారావును పులివెందులకు రప్పించి, పార్నపల్లి బృహత్తర పథకం ద్వారా 170 గ్రామాలకు తాగునీరు అందించిన ఘనత వైఎస్సార్ కుటుంబానికే దక్కుతుందని స్పష్టం చేశారు.కూటమి ప్రభుత్వానికి పులివెందుల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే,జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఏర్పాటైన మెడికల్ కాలేజీకి మంజూరైన 50 ఎంబీబీఎస్ సీట్లను ఎందుకు వెనక్కి పంపించారో ఉప ముఖ్యమంత్రి హోదాలో పవన్ కళ్యాణ్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పులివెందుల ప్రాంతంలో ఇంకా పెండింగ్‌లో ఉన్న సంపులు,లిఫ్ట్ ఇరిగేషన్, గ్రామీణ రోడ్లు,తాగునీటి సమస్యల పరిష్కారానికి వెంటనే నిధులు విడుదల చేసి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని,అంతేకానీ ఇతరులు చేసిన పనులను తమ ఖాతాలో వేసుకునే డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలని సర్వోత్తమ్ రెడ్డి డిమాండ్ చేశారు.

# ఘనంగా విశ్వమాత మదర్ థెరిస్సా 116వ జయంత్యోత్సవ వేడుకలు.

**-దివ్యాంగులకు గృహోపకరణాలు (హాట్ బాక్సులు) వితరణ**

**-జేఎన్టీయూ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ శేషమహేశ్వరమ్మ**

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 26

విశ్వమాత మదర్ థెరిస్సా 116వ జయశీతిని పురస్కరించుకుని పట్టణంలోని ముద్దనూరురోడ్డులో గల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో హెల్పింగ్ హ్యాండ్స్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒకకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జేఎన్ టి యు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శేషమహేశ్వరమ్మ , కళాశాల ఆంగ్ల విభాగాధిపతి, హెల్పింగ్ హ్యాశీడ్స్ కోఆర్డినేటర్ డాక్టర్ సాంబయ్య, తదితరులు మదర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించారు. తదనంతరం మదర్ బర్త్ డే కేక్ కట్ చేసి దివ్యాంగులకు అందించారు. అనంతరం హెల్పింగ్ హ్యాండ్స్ విద్యార్థి సేవావిభాగం సమకూర్చిన గృహోపకరణాలు (హాట్ బాక్సులు) 25 మంది దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వికలాంగుల నెట్ వర్క్ ఆధ్వర్యంలో శేష మహేశ్వరమ్మ, సాంబయ్యలను దివ్యాంగులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.లి ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన డాక్టర్ సాంబయ్య మాట్లాడుతూ, మాట్లాడుతూ, 1910 ఆగస్టు26న యుగోస్లేవియా దేశంలో జన్మించి, భారతదేశంలోని కలకత్తా మురికివాడల్లో దయనీయంగా జీవిస్తున్న, నిరుపేదల, అభాగ్యుల జీవితాలలో వెలుగులు చూపిన మదర్ ఎన్నోవ్యయప్రయాసలకోర్చి, స్థాపించిన మిషనరీస్ ఆఫ్ చారిటీస్, నిర్మల్ హృదయ్ లాంటి సంస్థలు నేటికీ, ప్రపంచవ్యాప్తంగా 123 దేశాలలో అభాగ్యులకు సేవాకార్యక్రమాలు చేపడుతున్నాయని, ఆమెకు 1979లో నోబెల్ శాంతి బహుమతి, 1980లో భారతదేశ అత్యున్నత



పురస్కారమైన భారతరత్న మరియు ప్రపంచంలో పవిత్రమైనదిగా భావించే వాటికన్ సిటీ పోప్ అందించే సెయింట్ హుడ్ హోదా లభించడం భారతీయులందరూ గర్వపడే అంశమని ప్రశంసించారు. అనంతరం దివ్యాంగులకు స్వీట్లు పండ్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల నెట్ వర్క్ రాష్ట్రఅధ్యక్షులు డా. ఇరికిరెడ్డి రఘునాథ రెడ్డి, దివ్యాంగుల టైలరింగ్ ట్రైనింగ్ టీచర్ మల్లీశ్వరి, రాక్ జిమ్ ట్రైనర్ వినయ్ కుమార్,జే ఎన్ టి యు హెల్పింగ్ హాండ్స్ సేవా విభాగం విద్యార్థిని విద్యార్థులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు ఎంపీ అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు





పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 26

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి, తొండూరు మండల యువ నాయకులు కంచర్ల ఆది కేశవరెడ్డి ల ఆధ్వర్యంలో అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి ,గోటూరు చిన్నప్ప,తొండూరు మండల కన్వీనర్ భూమిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు, అవినాష్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని వైఎస్ఆర్సిపి పులివెందుల నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి, తొండూరు మండల యువ నాయకులు కంచర్ల ఆది కేశవరెడ్డి ల ఆధ్వర్యంలో జయమ్మ కాలనీలోని నిరాశ్రయుల వసతిగృహంలో వృద్ధులకు, దుప్పట్లు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం చాలా సంతోషించదగ్గ విషయం, భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేసి పేద ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తూ, మంచి పేరు తెచ్చుకోవాలని వైయస్ మనోహర్ రెడ్డి అన్నారు, అనంతరం కేకు కట్ చేసి అందరికీ పంచి పెట్టారు,అవినాష్ రెడ్డి నిండు నూరేళ్లు, దేవుని ఆశీర్వాదాలతో చల్లగా జీవించాలని, ప్రజలకు మరింత సేవ చేయాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషోర్, వైయస్సార్సిపి నాయకులు పద్మనాభ రెడ్డి, కొంగనపల్లె రవి, అరుణ్ రెడ్డి, రఫీ, నిరాశ్రయుల భవనానికి సంబంధించిన ఇన్చార్జులు లక్ష్మి దేవి,వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నోటీసుల విచారణ ఫైలింగ్ సక్రమంగా నిర్వహించాలి.

**-నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి ఎం.జయకృష్ణ.**

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 26 ఆగస్టు

తిరుపతి నియోజకవర్గంలోప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో నోటీసుల విచారణ ఫైలింగ్ సక్రమంగా నిర్వహించాలని నియోజకవర్గ ఓటర్ నమోదు అధికారి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జయకృష్ణ తెలిపారు. 167 తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని తాతయ్య గుంట, ఎల్ఐసి రోడ్డు, ప్రకాశం రోడ్డు, దాసరి మఠం వార్డులలో జరుగుతున్న ఎస్ఐఆర్ నోటీసుల విచారణ కేంద్రాలను ఓటర్ల నమోదు అధికారి జయకృష్ణ పరిశీలించారు. విచారణ సమయంలో ఓటరు సమర్పించిన ఆధారములను, ఓటరు ఇచ్చినటువంటి రసీదును, సదరు ఓటరు సంబంధించిన ఎన్యుమరేషన్ ఫారంను, హాజరు పట్టికను, బిఎల్ఓ డిక్లరేషన్, విచారణ నివేదికను అన్నీ కూడా సక్రమంగా ఫైలింగ్ చేయాలని తెలిపారు. ఓటరుకు ఎందుకు నోటీసు వచ్చిందో వివరించాలని, వారి నుండి సంబంధిత డాక్యుమెంట్లను కలెక్ట్ చేసుకుని విచారణ పూర్తి చేయాలని ఏఈఆర్ఓ లను సూపర్వైజర్ లను బిఎల్ఓ లను ఆదేశించారు. విచారణ చేయు అధికారులు ఎన్నికల కమిషన్ జారీ చేసిన ఆదేశాల మేరకు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఓటరు ఒకవేళ షెడ్యూల్ తేదీ కన్నా ముందుగానే విచారణకు




హాజరు అయినట్లయితే వారి నుండి ఆధారములు సేకరించి, సంతకం మరియు గ్రూప్ ఫోటో తీసుకొని ఫైలింగ్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్ బాబు, ఎన్నికల ఉప తహశిల్దార్ సుధాకర్ నాయక్, డి.ఈ.మహేష్, పాల్గొన్నారు.

# రామచంద్రారెడ్డిని పరామర్శించిన వైఎస్ మనోహర్ రెడ్డి ,దుష్యంత్ రెడ్డి లు

పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 26

పులివెందుల పట్టణం నగిరిగుట్టలో నివాసం ఉంటున్న శ్రీశ్రీశ్రీ కోదండ రామస్వామి దేవస్థాన ధర్మకర్త అంకాలమ్మ గూడూరు రామచంద్రారెడ్డి ఇటీవల కాలంలో చేతికి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలోచత్ర చికిత్స చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రామచంద్రారెడ్డిని మున్సిపల్ వైకాపా ఇన్చార్జులు వైయస్ మనోహర్ రెడ్డి, దుష్యంత్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ లు ఆయన నివాసానికి బుధవారం వెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితులను వారు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు ఇచ్చిన సూచనల మేరకు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మనాభ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, కొంగనపల్లె రవి తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ నగర్ కాలనీ వాసుల సమస్యను పరిష్కరించండి

**-ఆర్డిఓ తో కలిసి రాజీవ్ నగర్ కాలనీ లో ఇల్లు కోల్పోతున్న ప్రాంతాలను పరిశీలించిన వైయస్ మనోహర్ రెడ్డి**

పులివెందుల కదిలించే వార్త

అర్బన్ ఆగస్టు 26

పులివెందుల పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో నేషనల్ హైవేకి ఇండ్లు కోల్పోతున్న రాజీవ్ కాలనీ ప్రజల వినతి మేరకు బుధవారం ఆర్డిఓ చిన్నయ్య, ఇండ్లను పరిశీలించేందుకు కాలనీకి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైకాపా పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్ లు అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా రోడ్డుకు పోతున్న ఇండ్ల ను వారు అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఇక్కడ నివాసం ఉంటున్న వీరికి ఇల్లు కట్టుకునేందుకు స్థలాన్ని ఏర్పాటు చేసి వారికి నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఇళ్లలోకి వెళ్లేందుకు విలువ లేకుండా గుత్తేదారులు తొగడం ఏమిటన్నారు. వారికి నష్టపరిహారం చెల్లించేంతవరకు, వీరికి ప్రభుత్వ స్థలాన్ని వెంటనే చూపించితే వారికి వచ్చే నష్టపరిహారంతో మళ్లీ ఇండ్లు కట్టుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. అలా చేయకుండా ఇష్టం వచ్చినట్టు నేషనల్ హైవే వారు పనులు చేయడం దారుణమన్నారు. త్వరితగతిన ఉన్నతాధికారులతో మాట్లాడి కాలనీ ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.


**ఇందుకు ఆర్డిఓ చిన్నయ్య స్పందిస్తూ**

రాజీవ్ గాంధీ కాలనీలో నివాసం ఉంటు నేషనల్ హైవేకి ఇల్లు కోల్పోతున్న బాధ్యతల పరిస్థితి నాకు అర్థమైందని, వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన వీరికి న్యాయం జరిగే విధంగా చూస్తా అన్నారు. ఎవరు ఇబ్బంది పడొద్దు అని మీకుఎలాంటి అన్యాయం జరగదని మీకు ఉన్నతాధికారులున్యాయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# ఉపాధ్యాయులను కించిపరిచే సన్నివేశాలు సినిమా ల్లో చూపించటం సరికాదు

**- ఏపీటీఎఫ్ డిమాండ్**



కదిలించేవార్త :- రణస్థలం, ఆగస్టు - 25 ,ఉపాధ్యాయులను కించిపరిచే విధంగా సినిమాలలో కొన్ని సన్నివేశాలు చూపించటం సరికాదని ఏ పి టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల, ప్రధాన కార్యదర్శి ఏ బసవలింగారావు, అవేదన వ్యక్తం చేసారు. ఇరుముడి సినిమాలో ఉపాధ్యాయులను కించపరిచే సన్నివేశాలను తక్షణమే తొలగించాలని వారు డిమాండ్ చేశారు. సినిమాలు సమాజాన్ని ప్రభావితం చేసే శక్తివంతమైన మాధ్యమమని వారు అన్నారు. ఒక పాత్రను తెరపై ఎలా చూపిస్తాయో అదే ముద్రగా సమాజంలో మిగిలిపోతుందని వారు అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల వంటి అంశాలను తెరపై చూపించేటప్పుడు దర్శకులు సామాజిక బాధ్యత వ్యవహరించాలని వారు సూచించారు. ఇరుముడి సినిమా ఒక ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల పాత్రలు అత్యంత ప్రతికూలంగా తీర్చిదిద్దరాదని తెలిపారు. అది కేవలం కుటుంబ పాత్ర కాదు ఆమె వెనుక ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఒక పాఠశాల కనిపిస్తుందన్నారు. ఆ పాఠశాలలో ఉన్న విద్యార్థులు ధరించిన యూనిఫారం ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ధరించే యూనిఫారం ఒకటేనని ఆమె అన్నారు. జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాల సీలేరు ఏ ఎస్ ఆర్ జిల్లా పేరుతో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మరియు ఉపాధ్యాయులపై తీసిన ఈ సినిమా ఉపాధ్యాయ వృత్తిని పాఠశాల విద్యా వ్యవస్థను కించిపరిచే విధంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులపై ఇరుముడి సినిమా చూసి ప్రేక్షకులు మదిలో ఏర్పడే ప్రతికూల అభిప్రాయం ప్రభుత్వ విద్యా వ్యవస్థను మరింత దిగజార్చే స్థాయిలో ఈ సినిమాలో కథనం ఉందన్నారు. సినిమా విజయవంతనికి కథనం ఎంత ముఖ్యమో తీసుకున్న పాత్రల యొక్క వాస్తవికత అంతే ముఖ్యమని ఆమె అన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను కించపరిచే విధంగా వారి గౌరవాన్ని తగ్గించి ప్రభుత్వ పాఠశాలల స్థానాన్ని కుదించి ప్రజలకు దూరం చేసే విధంగా ఉన్న ఈ సినిమాలలోని కొన్ని సంఘటనలను తొలగించవలసిందిగా డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ లో గల ఉపాధ్యాయుల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడం ప్రభుత్వ పాఠశాలల ప్రతిష్టను నిలుపుకోవడం మా బాధ్యతగా భావి స్తూ వెంటనే ఆ దృశ్యాలను తొలగించకపోతే ఆందోళన కార్యక్రమాలను చేపడతామని హెచ్చరించారు. ఈ విషయమై రణస్థలం మండలం ఏపీటీఎఫ్ నేతలు సిహెచ్. కోటేశ్వరరావు, ఎన్ని శ్రీనివాసరావు, బొంతు అప్పలనాయుడు, పున్నాన నరసింహులు నాయుడు, బాలి రాము నాయుడు, మన్నే కృష్ణానందం తదితరులు హెచ్చరించారు.

# ఆగమోక్తంగా శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ జీర్ణోద్ధారన



తిరుపతి రూరల్ కదిలించే వార్త 26 ఆగస్టుదేవుని కడప శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జీర్ణోద్ధారణ అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాలు బుధవారం ఆగమశాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర కార్యక్రమంలో టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర పాల్గొన్నారు.వేద మంత్రోచ్ఛారణలు, మంగళవాయిద్యాల నడుమ జరిగిన మహాసంప్రోక్షణ కార్యక్రమం భక్తులను ఆధ్యాత్మికానందంలో ముంచెత్తింది. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయానికి పూర్వ వైభవం, పవిత్రత మరింతగా చేకూరాలని ప్రార్థించారు. మహాసంప్రోక్షణ అనంతరం భక్తులకు స్వామివారి దర్శనం పునఃప్రారంభమైంది.ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారిని దర్శించుకున్న టీటీడీ ఈవోఅంతకుముందు టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామివారి దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఈవోకు అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ కోదండరామస్వామివారి ఆలయ విశిష్టత, చారిత్రక మరియు ఆధ్యాత్మిక ప్రాశస్త్యాన్ని ఈవోకు వివరించారు.ఈ కార్యక్రమంలో జేఈవో డా. ఎ. శరత్, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి ఎ. ప్రశాంతి, ఏఈవో రవి, సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# శ్రీ వ్యాసాశ్రమం శతాబ్ది ఉత్సవాల బందోబస్తు వినతిపై జిల్లా పోలీస్ యంత్రాంగం ఉత్తర్వులు

తిరుపతి కదిలించే వార్త 26 ఆగస్టు

తిరుపతి జిల్లా ఏర్పేడులోని శ్రీ వ్యాసాశ్రమంలో ఈ నెల 27-08-2026 నుండి 02-09-2026 వరకు నిర్వహించతలపెట్టిన శతాబ్ది ఉత్సవాలకు సంబంధించి పోలీస్ బందోబస్తు కల్పించాలంటూ ఆశ్రమ కోశాధికారి ఎ. అమరనాథ్ రెడ్డి అందించిన వినతిపత్రంపై జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల ఔా.చీశీ.23621/2026 మేరకు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పోలీస్, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులతో నిర్వహించిన సమగ్ర సమీక్షా సమావేశం అనంతరం ఈ ఉత్తర్వులు విడుదలయ్యాయి.

ఉత్తర్వులలోని ముఖ్య అంశాలు:

ఉత్సవాల వాయిదా సూచన: ఆశ్రమ పాలకవర్గం మరియు మాజీ విద్యార్థులు/భక్తుల మధ్య యాజమాన్య వివాదాలు ఇంకా పరిష్కారం కాకపోవడం, గతంలో జూలై 25న జరిగిన ఘర్షణ వాతావరణం మరియు సోషల్ మీడియాలో పరస్పర ఆరోపణల నేపథ్యంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున ప్రస్తుతం నిర్ణయించిన తేదీలలో బందోబస్తు నిర్వహించడం సాధ్యపడదని వెల్లడించారు. అందువల్ల ఈ శతాబ్ది ఉత్సవాలను వాయిదా వేసుకుని, 2026 క్యాలెండర్ సంవత్సరంలో మరొక అనుకూలమైన తేదీకి రీషెడ్యూల్ చేయాల్సిందిగా ఆ నిర్వాహకులకు సూచించారు. అందిన సమాచారం ఆధారంగా పరిస్థితిని సమీక్షించి, అవసరమైన రక్షణ మరియు ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రేణిగుంట డిఎస్పి మరియు ఏర్పేడు ఎస్హెచ్ఓ లకు ఆదేశాలు జారీ చేశారు.



# మోటార్ సైకిళ్లు,ఆలయ చోరీల ముఠా అరెస్ట్

**-రూ. 8.08 లక్షల సొత్తు స్వాధీనం,'సీసీటీవీ 360' ద్వారా నిందితుల గుర్తింపు**

**-అర్బన్ సీఐ కె.శ్రీరామ్**



పులివెందుల కదిలించే వార్త ఆగస్టు 26

పులివెందుల పట్టణంలో వరుసగా మోటార్ సైకిళ్లు, ఆలయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి రూ.8.08 లక్షల విలువైన చోరీ సొత్తును రికవరీ చేసినట్లు అర్బన్ సీఐ కె.శ్రీరామ్ వెల్లడించారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. జిల్లా ఎస్పీ నచ్చికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు,డీఎస్పీ బి.మురళి పర్యవేక్షణలో చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో ఈ ముఠా పట్టుబడినట్లు తెలిపారు. రూ.7,08,000 విలువైన 7 మోటార్ సైకిళ్లు మిట్టమల్లేశ్వర స్వామి దేవాలయం వద్ద దొంగిలించిన 3 బైక్‌లు, జయమ్మ కాంప్లెక్స్ వద్ద చోరీ చేసిన 4 బైక్‌లను అలాగే కనంపల్లి సమీపంలోని నామాలగుండు సిద్ధిలింగేశ్వర స్వామి ఆలయంలో రెండు ఇనుప తలుపులు,కిటికీ, సుమారు 250 కిలోల స్లాబ్ ఇనుప కడ్డీలను దొంగిలించి విక్రయించగా వచ్చిన?రూ.1,00,000 నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.ఈ చోరీలకు పాల్పడిన వారి



వివరాలను తెలుపుతూ ?భూపతి మధు (27),తండ్రి లేట్ శ్రీనివాసులు,నెహ్రూ రోడ్డు, ప్రొద్దుటూరు టౌన్ మోటార్ సైకిల్ చోరీల నిందితుడని హెలిప్యాడ్ వద్ద,?గురువింటి మధు కృష్ణ (37), తండ్రి బాల రాజు,యెర్రగుడిపల్లి, పులివెందుల ఆలయ చోరీ నిందితుని కదిరి రింగ్ రోడ్డు వద్ద,ఆలయ చోరీ నిందితుడు ?కందుకూరి వెంకట శివయ్య (43), తండ్రి చిన్న మహానంది, యెర్రగుడిపల్లి పులివెందుల వాసి ని కదిరి రింగ్ రోడ్డు వద్ద అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

**'సీసీటీవీ 360' సాఫ్ట్‌వేర్‌తో వేగవంతమైన దర్యాప్తు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన ఆధునిక 'సీసీటీవీ 360' సాఫ్ట్‌వేర్ దర్యాప్తులో పోలీసులకు ఎంతో కీలక సాధనంగా మారిందని సీఐ శ్రీరామ్ పేర్కొన్నారు.ఈ ఆధునిక వ్యవస్థ సహకారంతోనే పాత నేరస్తులు,చోరీలకు పాల్పడుతున్న దొంగలను అతి తక్కువ సమయంలో గుర్తించి పట్టుకోగలిగామన్నారు.వాహనాలు లేదా వస్తువులు చోరీకి గురైనా,వ్యక్తులు అదృశ్యమైనా బాధితులు వెంటనే పోలీసులను ఆశ్రయించాలని ఆయన ప్రజలకు సూచించారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.ఈ కేసును ఛేదించడంలో చురుగ్గా వ్యవహరించిన ఎస్సైలు ఎం.మధుసూదన్ రెడ్డి,ఎల్.తిమోతి మరియు పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# ఖాకి కఠినత్వం అసాంఘిక శక్తులపైనే

***-సామాన్యుల సమస్యలను వినేందుకు సాదర స్వాగతం***

***-వి ఆర్ ఉదంతం ఊహాగానాలే***

***-చట్ట పరిధిలో దోషులను శిక్షించే ప్రయత్నంలో రాజీ లేదు***



పులివెందుల అర్బన్ పరిధిలో అసాంఘిక శక్తులను అణిచివేయడంలో

ఖాకి కఠినత్వం ప్రస్ఫుటమవుతున్నప్పటికీ సామాన్యుల సేవలకు సాదర స్వాగతం పలుకుతూ అర్బన్ సీఐ శ్రీరాం విధులు నిర్వహిస్తున్నారని, అర్బన్ సిఐ శ్రీరామ్ విఆర్ కు బదిలీ అంటూ పుకార్లు ఊహాగానాలేనని అధికారుల సమాచారం. పులివెందుల అర్బన్ సిఐ గా శ్రీరామ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అసాంఘిక శక్తులకు చుక్కలు చూపిస్తూ, సామాన్యులకు చట్టం చుట్టమే అంటూ తన విధి నిర్వహణలో సామాన్యులకు అందిస్తున్నటువంటి సేవల ద్వారా ప్రజలకు అవగతం అవుతుందని, జిల్లా ఎస్పీ మరియు ఇతర ఉన్నతాధికారుల ఆదేశాలను క్రమశిక్షణతో పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ప్రజల్లో పోలీసు శాఖ గౌరవాన్ని పెంచడంలో తన వియుక్త ధర్మాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్కు న్యాయం కోసం వచ్చే బాధితులకు ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో తనదైన శైలిలో కౌన్సిలింగ్ చర్యలను చేపడుతూ అందరి మన్ననలు పొందుతున్నారని అయితే ఇటీవల సిఐ శ్రీరామ్ విఆర్ కు బదిలీ అని కొన్ని మధ్యమాలలో నిలుపుదల అని కొన్ని మాధ్యమాలలో వస్తున్నటువంటి ఊహాగానాలపై శ్రీరామ్ వివరణ ఇస్తూ తన ఆత్మస్థైర్యాన్ని మరియు క్రెడిబిలిటీని తగ్గించే ప్రయత్నం సరికాదని, తమకున్న విచక్షణాధికారాలతో చట్ట పరిధిలో వచ్చినటువంటి ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని వాటిలో భాగంగానే ఆర్డిఓ ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు సంబంధిత విషయానికి సంబంధించి రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి కేసుకు సంబంధించిన ముద్దాయిల అక్రమాలను సాక్షాదారాలతో బహిర్గతం చేసి శిక్షించే ప్రయత్నం తప్పకుండా చేస్తామని వీటిలో రాజీ ధోరణి ఏమాత్రం ఉండబోదని, ఊహాగానాలను ప్రజలు ప్రభావితం అయ్యేలా వ్యక్తుల వ్యక్తిగత మనోభావాలు దెబ్బతీసే విధంగా కథనాలు సరికాదని హితువు పలికారు

# సంక్షేమ హాస్టళ్లలో పర్యవేక్షణను అడ్డుకోవద్దు

**-ఆర్ఎస్‌యూ జాతీయ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి**

రాజమండ్రి, ఆగస్టు 26: కదిలించే వార్త

ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో మీడియా, విద్యార్థి సంఘాల పర్యవేక్షణను అడ్డుకోవద్దని ఆర్ఎస్‌యూ జాతీయ అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాజమండ్రిలో జరుగుతున్న ఆర్ఎస్‌యూ రాష్ట్ర ప్లీనరీ సమావేశాల ముగింపు సందర్భంగా బుధవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, తాగునీరు, పారిశుధ్యం, వసతులు, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. హాస్టళ్లలో వాస్తవ పరిస్థితులను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా, విద్యార్థి సంఘాల పర్యవేక్షణ కీలకమని తెలిపారు. ఆహారం నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, వసతుల వంటి అంశాల్లో లోపాలు ఉంటే వాటిపై చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రవిశంకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, విద్యార్థుల చదువుకు ఆటంకం లేకుండా కళాశాలలకు ఫీజులను సకాలంలో చెల్లించే విధానం తీసుకురావాలన్నారు.పీజీ కోర్సులకు కూడా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేయాలని ఆయన కోరారు. ఎంబీఏ, ఎంసీఏ, ఎంఏ, ఎంఎస్సీ, ఎంఎస్‌డబ్ల్యూ తదితర పీజీ కోర్సులు చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఆర్థిక సహాయం




అందించాలని, స్కాలర్‌షిప్‌లు, మెయింటెనెన్స్ ఛార్జీలు సకాలంలో చెల్లించాలని డిమాండ్ చేశారు. ఫీజుల కారణంగా విద్యార్థుల సర్టిఫికెట్లు నిలిపివేయకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్ నాయుడు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘురామిరెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శులు నరేందర్‌రెడ్డి, శాంతి, రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్య, నరేష్ నాయుడు, తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు నూకరాజు, జిల్లా కార్యదర్శి అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు సంబంధం లేని పనులు చేయించరాదు.

**-రాష్ట్ర అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్.**

కడప ఆగస్టు 26 కదిలించే వార్త

జిల్లాలో ఆశా కార్యకర్తలకు సంబంధంలేని పనులు చేయించరాదని ఆశాలకుసంబంధం లేని పనులు చేయాలని బెదిరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంటి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆశా జాబ్ చార్ట్ ప్రకారం పని చేయించకుండా ఆశాలకు సంబంధంలేని ఎన్ సి డి సి డి, గళ్ళ సేకరణ, ఉదయం 9 నుండి సాయంకాలం 4 గంటల వరకు క్లినిక్ డ్యూటీలు, రాత్రివేళ డ్యూటీలు, క్లినికులలో షుగరు, బిపి, ఓపి డ్యూటీలు నిర్వహించాలని, ఏఎన్సీలు నెలలో కచ్చితంగా నాలుగు లేదా ఐదు నమోదు చేయాలని, రికార్డులు వ్రాయాల్సిన పనిలేదని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ రెండు జతలు రికార్డులు రాయాలని లేకపోతే జీతాలు రాయమని అధికారులు బెదిరిస్తున్నారని తెలిపారు. అట్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎఫ్ ఆర్ ఎస్, అటెండెన్స్‌అమలు చేస్తున్నారని ఇదెక్కడి విడ్డూరమనితెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ యుగంధర్ గారికి ఈ విషయమై రెండు మార్లు వినతి పత్రాలు ఇచ్చి సమస్యలను గురించి చర్చించడం జరిగిందని ఈ మధ్య జరిగిన నోడల్ ఆఫీసర్ సమావేశంలో కూడా జిల్లాలోని నోడల్ ఆఫీసర్ లందరికీ ఆశాలతో రికార్డ్స్ వ్రాయించకూడదని, క్లినిక్ డ్యూటీలు , గళ్ళ సేకరణ, ఎన్సిడిసిడి సర్వే చేయకూడదని డి ఎం ఽ హెచ్ ఓ గారు తెలియజేసినప్పటికీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని అధికారులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అలాగే చెబుతాడు మీతో కానీ మాతో మాత్రం ఆశాలను బలవంత పెట్టి భయపెట్టి పనులు చేయించుకోండి అని చెప్పినాడు కాబట్టి మీరు చేయాల్సిందే నని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధికారులు ఆశాలను బెదిరించటం జరుగుతుందని తెలిపారు. కల్లూరు మెడికల్ ఆఫీసర్ గారు ఆశాల పైన చాలా దుర్మార్గకరంగా వ్యవహరిస్తున్నారని మీరు ఏ వరికి చెప్పుకున్న నన్ను ఏమి చేయలేరని వీర ప్రగల్భాలు పలికి ఆశాలను భయపెట్టి ఆశాలకు సంబంధం లేని మేము చెప్పిన ఏ పనైనా మీ ఆశాలు చేయకపోతే మిమ్ములను రక్షించే వాడే లేడు అని బెదిరిస్తున్నాడని తెలిపారు.ఆశాలకు సంబంధం లేని పనులు చేయించకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేయాలని లేనియెడల కడప జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్షలు నిర్వహిస్తామని పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు యు మరియమ్మ, ఉపాధ్యక్షులు టి అనసూయ పాల్గొన్నారు.




## సెంచరీ ప్లైవుడ్ నీటి పైపుల కోసం ప్రజల ప్రాణాలను బలి పెడతారా?

**-వందల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నామని చెప్తున్నా నేతలు గుంతలు పూడ్చలేరా?**

**-ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ నిరసన వ్యక్తం చేసి గుంతను పూడ్చిన సిపిఐ ఎం ఎల్ లిబరేషన్ పార్టీ నాయకులు**



కడప ఆగస్టు 26 కదిలించే వార్త

అభివృద్ధికి వందల కోట్లు ఖర్చు పెడుతున్నామన్న నేతలకు రోడ్లపై ఉన్న గుంతలు కనపడడం లేదా? ప్రజల ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా! మీకు ప్రజల ప్రాణాలు కంటే పరిశ్రమల లబ్దే ముఖ్యమాని అధికార పార్టీ నేతలను సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్ ఘాటుగా ప్రశ్నించారు. మంగళవారం పోరుమామిళ్ల బైపాస్ వైఎస్ఆర్ సర్కిల్ వద్ద పడిన లోతైన గుంతను వారి పార్టీ బృందంతో పరిశీలించి ఆర్ అండ్ బి అధికారులు మరియు సెంచరీ ప్లైవుడ్ అధికారుల తీరు పట్ల నిరసన వ్యక్తం చేసి స్వయంగా గుంతను పూడ్చడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్ చంద్రశేఖర్, నియోజకవర్గ పార్టీ కార్యదర్శి పి చంద్రమోహన్ రాజు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేనివిధంగా రోడ్లు అభివృద్ధి చేస్తున్నాం అంటూ ఆర్భాటపు ప్రకటనలు చేస్తున్నారు తప్ప క్షేత్రస్థాయిలో చేసింది ఏమీ లేదని వారు దుయ్యబట్టారు. బద్వేల్ పట్టణంలో అభివృద్ధికి వందల కోట్లు వెచ్చిస్తూ వారి అనుయాయుల వెంచర్లు ఉన్న ప్రాంతాలకు సీసీ రోడ్లు వేయించుకుంటూ ఆ ముసుగులో వేలల్లో ఉన్న స్థలాలను లక్షలాది రూపాయలకు అమ్ముకునే ప్రయత్నం చేసుకోవడంలో ఉన్న చిత్తశుద్ధి ప్రధాన రహదారులలో ఏర్పడిన గుంతలను తొలగించడంలో లేదని ప్రజల ప్రాణాలంటే లెక్క లేకుండా పోయిందని ఆయన ఘాటుగా విమర్శించారు. అటు మైదుకూరు రోడ్డు స్టేట్ బ్యాంకు వద్ద నుండి ఇటు పోరుమామిళ్ల బైపాస్ వరకు ఈ మధ్యకాలంలో అనేకమైన గుంతలు ఏర్పడి రోడ్లు దెబ్బతిన్నాయని ప్రధానంగా పోరుమామిళ్ల బైపాస్ వైయస్సార్ సర్కిల్ నందు సెంచరీ ప్లైవుడ్ సంస్థ కోసం ఏర్పడిన పైప్ లైన్ లోపభూయిష్టంగా చేయడంతో అర్ధరాత్రి అకస్మాత్తుగా పెద్ద గుంత ఏర్పడడంతో వాహనదారులు ప్రమాదాలకు గురయ్యారని ఇది ఆర్ అండ్ బి అధికారులు నిర్లక్ష్యమా లేక మున్సిపల్ అధికారుల చేతకానితనమా సమాధానం చెప్పాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే ఆర్ అండ్ బి అధికారులు మున్సిపల్ అధికారులు లోపభూఇష్టంగా పనులు చేసిన కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుని యుద్ధ ప్రాతిపదికన గుంతను పూడ్చే ప్రయత్నం చేయాలని లేని పక్షంలో వాహనదారుల తో కలిసి ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ నాయకులు నారాయణ, ఈశ్వర్, రమణ, రాజేష్, చెన్నయ్య, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ తైక్వాండో పోటీల్లో రాణించిన అన్నాచెల్లెళ్లను అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**- బెంగళూరు, హైదరాబాదులో జరిగిన పోటీల్లో సత్తా చాటిన మగ్బూల్ బాషా, హజరాబీ**

**- ఎమ్మెల్యే సునీతతో ఆత్మకూరు నూతన ఎస్ఐ మర్యాదపూర్వక భేటీ**





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 26 :అంతర్జాతీయ టైక్వాండో పోటీలకు ఎంపికైన అన్నా చెల్లెళ్లు మగ్బూల్‌బాషా, హజరాబీలను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురం మండలం తపోవనం సమీపంలో ఉన్న స్వర్ణగ్రామం వద్ద శిక్షణ పొందిన వీరు తొలిసారిగా జులైలో బెంగళూరులో జరిగిన దక్షిణ భారత స్థాయితైక్వాండో పోటీల్లో పసిడి పతకాలు సొంతం చేసుకున్నారు. ఈ ప్రతిభ ఆధారంగా హైదరాబాద్ లో జరిగిన అంతర్జాతీయ తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 21 నుంచి 23 వరకు గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన ఈ పోటీల్లో ఇద్దరు చిన్నారులు అద్భుతమైన ప్రతిభతో విజయం సాధించారు. ఈ నేపథ్యంలో శిక్షకుడు మహబూబ్ బాషా ఈ ఇద్దరు చిన్నారులతో కలసి అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిశారు. చిన్నారుల ప్రతిభ తెలుసుకొని ఎమ్మెల్యే సునీత ఆశ్చర్యం వ్యక్తం చేశారు. చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తున్న ఆ చిన్నారులను ఎంతో ఆప్యాయంగా పలుకరించారు. శిక్షకుడిని కూడా ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. మరోవైపు ఆత్మకూరు నూతన ఎస్ఐ గా నియమింపబడిన లక్ష్మణరావు ఎమ్మెల్యే పరిటాల సునీతను అనంతపురంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆత్మకూరులో పరిస్థితుల గురించి చర్చించారు. శాంతి భద్రతల విషయంలో ఎక్కడా రాజీ లేకుండా పని చేయాలని సూచించారు. తమ వైపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## మదర్ తెరిసా సేవలు స్ఫూర్తిదాయకం

**---డాక్టర్ వై విజయసాయి కుమార్**

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 26 :

విశేషమైన సేవలు ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తు పేరు గడించిన భారతరత్న మదర్ తెరిసా సేవలు స్ఫూర్తిదాయకమని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ అన్నారు. ఎంతోమంది కుష్టి వ్యాధిగ్రస్తులకు అనాధలకు సేవ అందించిన మదర్ తెరిసా అందరీ హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని ఆమె సేవలు స్ఫూర్తివేయకమని ఈరోజు ఆమె 116 జయంతి పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దాతలు బిఎస్ఎన్ఎల్ విశ్రాంత అధికారులు బాల రంగయ్య, అల్లా బకాష్ సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర విజయభాస్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు



# కమల్ అమృత్ వాణి-239



సమయస్య సదుపయోగః సఫలస్య హి కారణమ్।
గతః కాలో న లభ్యేత పునః కదాచన॥తాత్పర్యం.
సమయం మనిషికి లభించిన అత్యంత విలువైన సంపద.
ధనం పోయినా తిరిగి సంపాదించవచ్చు, కానీ గడిచిన సమయాన్ని తిరిగి పొందలేం.
ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకునే అలవాటు విజయానికి దారి చూపుతుంది.వాయిదా వేసే అలవాటు అవకాశాలను దూరం చేస్తుంది.చిన్న సమయాన్ని కూడా మంచి పనికి వినియోగిస్తే గొప్ప ఫలితాలు సాధించవచ్చు. సమయపాలన క్రమశిక్షణను, క్రమశిక్షణ విజయాన్ని పెంచుతుంది.సమయాన్ని గౌరవించే వ్యక్తి తన జీవితాన్ని గౌరవించినట్టే.అందుకే కాలాన్ని సద్వినియోగం చేసుకోవడమే సఫల జీవనానికి మార్గం.
-- కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

**64 సంవత్సరాలు నిండిన ట్రిక్ ఆనంద్ గారికి జరగబోయే ఎలక్షన్స్ సభ్యత్వం నమోదు చేసి కమిటీ సభ్యులు నాకోసం రిసిప్ట్ రిలీజ్ చేస్తున్న ఫోటో**



**గుంతకల్ సబ్ డివిజన్ పరిధిలోని ఉరవకొండ టౌన్, గుంతకల్లు , విడపనకల్లు,పాల్తూరు, వజ్రకరూరు, కసాపురము, పామిడి మరియు గుత్తి పోలీస్ స్టేషన్ల పరిధిలో 1.8.2026 నుండి 31.8.2026 వరకు పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలులో ఉన్నది.**

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 26 :కావున, ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు ధర్నాలు, రాస్తారోకోలు లేదా ఇతర బహిరంగ కార్యక్రమాలు నిర్వహించదలచినట్లయితే, తప్పనిసరిగా సంబంధిత పోలీస్ అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందవలెను.పోలీసుల నుండి ముందస్తు అనుమతి పొందకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించినట్లయితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును.కావున ప్రజలు, నిర్వాహకులు మరియు సంబంధిత వ్యక్తులు పోలీస్ అధికారుల నుండి ముందస్తు అనుమతి తీసుకున్న తరువాత మాత్రమే కార్యక్రమాలను నిర్వహించవలసిందిగా సూచించడమైనది.

## మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో పాల్గొన్న అనంత...

అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 26 :
పవిత్ర మిలాద్ ఉన్ నబీ పర్వదినంను పురస్కరించుకుని అనంతపురం నగరంలోని ఆసర్ స్ట్రీట్, మాసుంభి దర్గా,మస్జిద్ ఈ బహాఉద్దీన్ మసీదు లలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రార్థనలకు మైనార్టీ నాయకులతో పాటు వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గారు హాజరయ్యారు. అంతకు మునుపు పాతూరు నందు వైయస్సార్ సీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి తబ్రేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం కార్యక్రమంకు ఆయన హాజరయ్యారు.









# ఖాకి కఠినత్వం అసాంఘిక శక్తులపైనే

**-సామాన్యుల సమస్యలను వినేందుకు సాదర స్వాగతం**

**-వి ఆర్ ఉదంతం ఊహాగానాలే**

**-చట్ట పరిధిలో దోషులను శిక్షించే ప్రయత్నంలో రాజీ లేదు**



**పులివెందుల అర్బన్, క్రైమ్, కదిలించే వార్త, ఆగస్టు 26 :**పులివెందుల అర్బన్ పరిధిలో అసాంఘిక శక్తులను అణిచివేయడంలో ఖాకి కఠినత్వం ప్రస్ఫుటమవుతున్నప్పటికీ సామాన్యుల సేవలకు సాదర స్వాగతం పలుకుతూ అర్బన్ సీఐ శ్రీరాం విధులు నిర్వహిస్తున్నారని, అర్బన్ సిఐ శ్రీరామ్ విఆర్ కు బదిలీ అంటూ పుకార్లు ఊహాగానాలేనని అధికారుల సమాచారం. పులివెందుల అర్బన్ సిఐ గా శ్రీరామ్ బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అసాంఘిక శక్తులకు చుక్కలు చూపిస్తూ, సామాన్యులకు చట్టం చుట్టమే అంటూ తన విధి నిర్వహణలో సామాన్యులకు అందిస్తున్నటువంటి సేవల ద్వారా ప్రజలకు అవగతం అవుతుందని, జిల్లా ఎస్పీ మరియు ఇతర ఉన్నతాధికారుల ఆదేశాలను క్రమశిక్షణతో పాటిస్తూ శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ప్రజల్లో పోలీసు శాఖ గౌరవాన్ని పెంచడంలో తన వియుక్త ధర్మాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్కు న్యాయం కోసం వచ్చే బాధితులకు ఆత్మవిశ్వాసాన్ని నింపడంలో తనదైన శైలిలో కౌన్సిలింగ్ చర్యలను చేపడుతూ అందరి మన్ననలు పొందుతున్నారని అయితే ఇటీవల సిఐ శ్రీరామ్ విఆర్ కు బదిలీ అని కొన్ని మధ్యమాలలో నిలుపుదల అని కొన్ని మాధ్యమాలలో వస్తున్నటువంటి ఊహాగానాలపై శ్రీరామ్ వివరణ ఇస్తూ తన ఆత్మస్థైర్యాన్ని మరియు క్రెడిబిలిటీని తగ్గించే ప్రయత్నం సరికాదని, తమకున్న విచక్షణాధికారాలతో చట్ట పరిధిలో వచ్చినటువంటి ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకుంటామని వాటిలో భాగంగానే ఆర్డిఓ ఇచ్చినటువంటి ఫిర్యాదు మేరకు సంబంధిత విషయానికి సంబంధించి రికార్డులను పూర్తిస్థాయిలో పరిశీలించి కేసుకు సంబంధించిన ముద్దాయిల అక్రమాలను సాక్షాదారాలతో బహిర్గతం చేసి శిక్షించే ప్రయత్నం తప్పకుండా చేస్తామని వీటిలో రాజీ ధోరణి ఏమాత్రం ఉండబోదని, ఊహాగానాలను ప్రజలు ప్రభావితం అయ్యేలా వ్యక్తుల వ్యక్తిగత మనోభావాలు దెబ్బతీసే విధంగా కథనాలు సరికాదని హితువు పలికారు

# మానవత్వం చాటుకున్న మార్గ్స ఫౌండేషన్...!

**-పోలేపల్లి గ్రామంలో పక్షవాతంతో బాధపడుతున్న కుటుంబానికి రూ.20 వేల ఆర్థిక సాయం**

**-ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత అందించడమే మా లక్ష్యం: చియ్యేడు గోపాల్**



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 26 :
శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన చింతాకు ఆంజనేయులు పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గ్రామస్తుల ద్వారా మార్గ్స ఫౌండేషన్ సభ్యుల దృష్టికి వచ్చింది.విషయం తెలుసుకున్న ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయుల కుటుంబ పరిస్థితిని పరిశీలించి, బుధవారం ఉదయం మార్గ్స ఫౌండేషన్ తరఫున రూ.20,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు చియ్యేడు గోపాల్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం ద్వారా వారికి కొంతైనా ఆర్థిక భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ఈ సహాయం చేసినట్లు తెలిపారు.అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ ఓబిరెడ్డి మాట్లాడుతూ, తమ విజ్ఞప్తికి వెంటనే స్పందించి పోలేపల్లి గ్రామానికి వచ్చి బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన మార్గ్స ఫౌండేషన్ సభ్యులకు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరెంతో మంది నిరుపేదలు, ఆపదలో ఉన్న కుటుంబాలకు ఫౌండేషన్ చేయూత అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మార్గ్స ఫౌండేషన్ సభ్యులు దాసరి మోహన్ బాబు, కుంటిమద్ది రమేష్, చియ్యేడు గోపాల్, చిన్నపల్లి సోమశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్‌తో పాటు మాజీ సర్పంచ్ ఓబిరెడ్డి, మాజీ ఎంపీపీ సుజాత ఆది రెడ్డి, బోయ సూరి, కొండాపురం మాజీ సర్పంచ్ రామ్మూర్తి, నసనకోట రామాంజనేయులు, జై రామ్ రెడ్డి, సీపీ నారాయణ, పోలేపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

# మానవాళి శ్రేయస్సు కోసం కృషి చేసిన కారణజన్ముడు మహ్మద్ ప్రవక్త

**-మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి**

**- నగరంలోని పలు దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**-ప్రవక్త బోధనలను పాటించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన**





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 26 :
మానవళి శ్రేయస్సు కోసం కృషి చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు అన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆయన నగరంలోని పలు దర్గాలను సందర్శించారు. ముందుగా పాతూరులోని బంగారువీధిలో ఉన్న శ్రీ సయ్యదా మాసుమా బీబీ సాహెబా, సారాన్ బీబీ సాహెబా దర్గాకు వెళ్లారు. అక్కడ ముస్లిం సోదరులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆసార్ దర్గాను దర్శించుకున్నారు. అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలోని ముస్లిం సోదరులకు ఆయన మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేశారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాద్ ఉన్ నబీగా జరుపుకుంటారని.. ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం, పరస్పర సహకారం వంటి విలువలను గుర్తు చేశారు. ప్రవక్త బోధనలను పాటిస్తూ శాంతి, సోదరభావంతో జీవించాలని సూచించారు. శాంతియుత సమాజం కోసం మహ్మద్ ప్రవక్త కృషి చేశారని.. ఆయన సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గారు సూచించారు.

# కళ్యాణదుర్గం KGBV, మోడల్ స్కూళ్లను <
# APSCPCR సభ్యులు డా. డి. శ్రీనివాస మూర్తి పరిశీలన



కళ్యాణదుర్గం, కదిలించే వార్త, ఆగస్టు 26 :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (APSCPCR) సభ్యులు డా. డి. శ్రీనివాస మూర్తి ఈరోజు కళ్యాణదుర్గంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV) మరియు మోడల్ స్కూల్లను జిల్లా బాలల సంరక్షణ అధికారి (DCPO) మంజునాథ్తో కలిసి సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్య, వసతులు మరియు బాలల రక్షణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఖ+దీఎలో బాలికల విద్య, వసతి, భోజనం, ఆరోగ్యం, పారిశుధ్యం, భద్రత, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు మరియు పాఠశాలలో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు.మోడల్ స్కూల్‌లో కూడా విద్యార్థుల విద్యా ప్రమాణాలు, పాఠశాల వాతావరణం, మౌలిక సదుపాయాలు, బాలల భద్రతా చర్యలను పరిశీలించారు. విద్యార్థులు తమ చదువుపై దృష్టి సారిస్తూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని డా. శ్రీనివాస మూర్తి సూచించారు.బాలల హక్కుల పరిరక్షణలో విద్యాసంస్థల పాత్ర అత్యంత కీలకమని, ప్రతి పాఠశాలలో పిల్లలకు సురక్షితమైన, ఆరోగ్యకరమైన మరియు వివక్షకు తావులేని వాతావరణం కల్పించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని ఆయన పేర్కొన్నారు.బాలల సమస్యలను కేవలం నమోదు చేయడమే కాకుండా, వాటికి సత్వర పరిష్కారం చూపే విధంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ాూాజూజ= సభ్యులు సూచించారు. పాఠశాలల్లో బాలల హక్కులు, ూాజూా చట్టం, బాల్య వివాహాల నిరోధం, బాలల భద్రత వంటి అంశాలపై అవగాహన మరింత పెంచాల్సిన అవసరం ఉందన్నారు.ఈ పర్యటనలో ఐజూా మంజునాథ్, సంబంధిత పాఠశాలల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్ల టెట్ రద్దు, మినహాయింపులపై ఏపీటీఎఫ్ నిరసన

చిలమత్తూరు న్యూస్ (కదిలించే వార్త)ఆగస్టు 27,

ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ రద్దు చేస్తూ,విడుదల చేసిన నోటిఫికేషన్ లో మినహాయింపులు డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ 1938 ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఈ అంశంపై అనేక మార్లు ప్రభుత్వానికి ఏపీటీఎఫ్ పక్షాన ప్రాతినిధ్యాలు చేసినప్పటికీ ఇన్ సర్వీస్ టీచర్లకుఎటువంటి మినహాయింపులు లేకుండా,సంఘాలతో చర్చించకుండా ఏకపక్ష ధరణిలో నోటిఫికేషన్ విడుదల చేయడాన్ని ఖండించారు.ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్లు అయిన టెట్ రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి నివేదించవలసిందిగా కోరుతూ. విడుదల చేసిన నోటిఫికేషన్ ను సవరణలు చేస్తూ ఉపాధ్యాయులందరికీ అర్హత మార్కులుగా 40 శాతానికి తగ్గిస్తూ, సబ్జెక్టు బోధన ప్రామాణికంగా ప్రశ్నాపత్రాలు రూపొందించడం,ఆన్లైన్ విధానంలో కాకుండా ఆఫ్లైన్లో పరీక్షలు నిర్వహించడం వంటి మార్పులతో రీ నోటిఫికేషన్ ఇవ్వాలని. నిన్నటి రోజు జరిగిన తమిళనాడు అసెంబ్లీ సమావేశాల్లో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ రద్దు చేస్తూ అసెంబ్లీతీర్మానం చేసి కేంద్రానికి నివేదించింది. మరి ఆ సందర్భంగా తమిళనాడు అసెంబ్లీ లో ప్రస్తావించిన ఆదర్శవంతమైన క్రింది మాటలను గుర్తు చేస్తూ“చట్టం ఉందని సమస్యను వదిలేయడం కాదు... చట్టం వల్ల సమస్య వస్తే, ప్రజల గొంతును వినిపించి, రాజ్యాంగబద్ధమైన మార్గంలో చట్టాన్ని మార్చే ప్రయత్నం చేయడమే నిజమైన ప్రజాస్వామ్యం.”వీటిని ఆదర్శంగా తీసుకుని టెట్ ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని




డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాలువ సురేంద్ర, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరు దివాకర్,రాష్ట్ర కార్యదర్శి గాజుల నాగరాజు,జిల్లా గౌరవ అధ్యక్షులు బాబా ఫక్రుద్దీన్,జిల్లా అదనపు కార్యదర్శి శ్రీరామ్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షులు పక్కిరప్ప,వివిధ మండలాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఫెడరేషన్ నాయకులు పాల్గొన్నారు

# మదర్ తెరిసా సేవలు స్ఫూర్తిదాయకం

---డాక్టర్ వై విజయసాయి కుమార్



అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 26 :

విశేషమైన సేవలు ద్వారా ప్రపంచవ్యాప్తంగా గుర్తు పేరు గడించిన భారతరత్న మదర్ తెరిసా సేవలు స్ఫూర్తిదాయకమని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ అన్నారు. ఎంతోమంది కుష్టి వ్యాధిగ్రస్తులకు అనాధలకు సేవ అందించిన మదర్ తెరిసా అందరీ హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయిందని ఆమె సేవలు స్ఫూర్తివేయకమని ఈరోజు ఆమె 116 జయంతి పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో దాతలు బిఎస్ఎన్ఎల్ విశ్రాంత అధికారులు బాల రంగయ్య, అల్లా బకాష్ సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర విజయభాస్కర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మానవాళి శ్రేయస్సు కోసం కృషి చేసిన కారణజన్ముడు మహ్మద్ ప్రవక్త

-మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి
- నగరంలోని పలు దర్గాల్లో ప్రత్యేక ప్రార్ధనలు, కేశ దర్శనం
-ప్రవక్త బోధనలను పాటించాలని ఎమ్మెల్యే దగ్గుపాటి సూచన





అనంతపురం, కదిలించే వార్త, ఆగస్టు 26 :

మానవళి శ్రేయస్సు కోసం కృషి చేసిన కారణజన్ముడు మహమ్మద్ ప్రవక్త అని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. మిలాద్ ఉన్ నబీ సందర్భంగా ఆయన నగరంలోని పలు దర్గాలను సందర్శించారు. ముందుగా పాతూరులోని బంగారువీధిలో ఉన్న శ్రీ సయ్యదా మాసుమా బీబీ సాహెబా, సారాన్ బీబీ సాహెబా దర్గాకు వెళ్లారు. అక్కడ ముస్లిం సోదరులు



ఎమ్మెల్యే దగ్గుపాటికి ఘన స్వాగతం పలికారు. దర్గాలో ఆయన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆసార్ స్ట్రీట్ లోని ఆసార్ దర్గాను దర్శించుకున్నారు. అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని.. మహమ్మద్ ప్రవక్త పవిత్ర కేసాన్ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నగరంలోని ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలియజేశారు. మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని మిలాద్ ఉన్ నబీగా జరుపుకుంటారని.. ప్రవక్త బోధించిన శాంతి, సోదరభావం, మానవత్వం, పరస్పర సహకారం వంటి విలువలను గుర్తు చేశారు. ప్రవక్త బోధనలను పాటిస్తూ శాంతి, సోదరభావంతో జీవించాలని సూచించారు. శాంతియుత సమాజం కోసం మహ్మద్ ప్రవక్త కృషి చేశారని.. ఆయన సూచించిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర అధ్యక్షుడు సుధాకర్ యాదవ్, నగర ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేటర్ బాబా, టిడిపి మైనార్టీ నాయకులు అడ్వకేట్ ఇషాక్, నియాజ్ అహ్మద్, ఇస్మాయిల్, మున్వర్, షౌకత్, నదీమ్, దాదా పీర్, ముస్తాక్, ఇమ్రాన్, అస్లాం, దాదు, ఖాజాపీర్, జాకీర్, ఇక్బాల్, సికిందర్, నూర్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రతిరోజూ 15 నిమిషాలు కేటాయిస్తే ఒత్తిడిని సులభంగా ఎదుర్కోవచ్చని తెలుసా?



ఈ రోజుల్లో ఒత్తిడి లేని సగటు మనిషి లేడంటే అతిశయోక్తి కాదు. సాంకేతికత, మారిన జీవనశైలి.. ఇలా ఒత్తిడికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్య సమస్యలు, సోషల్ మీడియా.. అన్నీ కలిసి ఒత్తిడిని పెంచేస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తలనొప్పి, ఆందోళన ..ఈ రోజుల్లో ఒత్తిడి లేని సగటు మనిషి లేడంటే అతిశయోక్తి కాదు. సాంకేతికత, మారిన జీవనశైలి.. ఇలా ఒత్తిడికి ఎన్నో కారణాలు ఉన్నాయి. ఉద్యోగం, కుటుంబం, ఆరోగ్య సమస్యలు, సోషల్ మీడియా.. అన్నీ కలిసి ఒత్తిడిని పెంచేస్తూ శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. తలనొప్పి, ఆందోళన, నిద్ర లేకపోవడం%ౌ% ఇవన్నీ సాధారణమే అవుతున్నాయి.కానీ వీటిని ఎదుర్కొనే మ్యాజిక్ మార్గం ఏంటంటే? యోగా! ముఖ్యంగా ప్రాణాయామం (శ్వాస వ్యాయామాలు). రోజుకి ఒక్క గంట కాలేదా, ఒత్తిడిగా ఉన్నప్పుడు 10-15 నిమిషాలు చేసినా మంచి ఫలితం ఉంటుంది. మనసు కూల్‌గా, శరీరం ఫ్రెష్‌గా ఉంటాయి. ఏ ఆసనాలు ఒత్తిడిని తగ్గిస్తాయో తెలుసుకుందాం.. పద్మాసనంయోగా మొదలు పెట్టేందుకు మొదటి ఆసనం ఇది. మామూలుగా కూర్చునే స్థితి. మార్నింగ్ టైంలో ఫ్రెష్ ఎయిర్ ఉన్న ప్లేస్‌లో కూర్చోండి. కాళ్లు క్రాస్‌లెగ్డ్‌గా పెట్టుకోండి. నిటారుగా కూర్చుని చేతులు మోకాళ్ల మీద పెట్టుకోవాలి. కళ్లు మూసుకుని ప్రాణాయామం చేయాలి. ఇది మనసుకి ప్రశాంతత ఇస్తుంది. శ్వాస తప్ప మరేమీ ఆలోచించకుండా చేస్తుంది. స్ట్రెస్ వచ్చినప్పుడు ఈ పోజ్‌లో కూర్చొని డీప్ బ్రీత్ తీసుకుంటే మనసు తేలికపడుతుంది.

# మార్నింగ్ లేవగానే చేతులు, కాళ్లల్లో తిమ్మిర్లు వస్తున్నాయా? కారణాలు ఇవే!




%ఎముశ్రీష్ట్ర ఝుతీవ%: మద్యం సేవించడం వల్లఅతిగా మద్యం సేవించడం వల్ల కూడా నరాలు, కణజాలం దెబ్బతింటుంది. ఇందులోని విటమిన్ బి12, ఫోలేట్ వంటి ముఖ్యమైన పోషకాలు తగ్గిపోతాయి. ఇది నరాల మీద చాలా చెడు ప్రభావం చూపుతుంది. దీని వల్ల పాదాలు..శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేయాల్సి ఉంటుంది. ఆరోగ్యంగా తినడం, సమయానికి వ్యాయామం చేయడం వంటివి. కానీ కొన్నిసార్లు అలాంటి కొన్ని లక్షణాలు శరీరంలో కనిపించడం ప్రారంభిస్తాయి. అసలు కారణం అర్థం చేసుకోవడం కష్టంగా అనిపిస్తుంది. ఈ సమస్యలలో ఒకటి చేతులు, కాళ్ళలో జలదరింపు. తరచుగా ఈ సమస్య నిరంతరం కూర్చోవడం లేదా నిలబడి ఉండటం, శరీరంలోని ఏదైనా భాగంపై ఎక్కువసేపు బరువు పెట్టడం వల్ల సంభవిస్తుంది. కానీ మీరు దీన్ని చేయకపోతే, ఇప్పటికీ ఈ సమస్య సంభవిస్తుంది. అప్పుడు మీరు దానికి కారణాన్ని తెలుసుకోవాలి.చేతులు, కాళ్ళలో జలదరింపుకు కారణమేమిటి?చేతులు, కాళ్ళలో జలదరింపునకు అనేక కారణాలు ఉండవచ్చు. విటమిన్ లోపం వల్ల కూడా ఈ సమస్య రావచ్చు. నరాలు ఆరోగ్యంగా ఉండాలంటే కొన్ని విటమిన్లు అవసరం. విటమిన్ %దీ%12, విటమిన్ %దీ%6, విటమిన్ %దీ%1, విటమిన్ %ఙ%, విటమిన్ %దీ%9 లేదా ఫోలేట్ వంటివి. విటమిన్ %దీ%12 కణాలకు శక్తిని ఉత్పత్తి చేయడానికి అవసరమైన మూలంగా పరిగణించబడుతుంది. శరీరంలో ఏదైనా విటమిన్ లోపం ఉంటే ఈ సమస్య రావచ్చు.ఇది కూడా చదవండి: %ఝుర్బ ుఅజూం%: మీ ఇంటి ప్రవేశ ద్వారం వద్ద ఈ పనులు అస్సలు చేయకూడదు.. వాస్తు నిపుణుల హెచ్చరికమధుమేహం:మధుమేహం వల్ల కాళ్లు, కాళ్లలో, కొన్నిసార్లు చేతులు, చేతుల్లో జలదరింపు ఉంటుంది. రక్తంలో చక్కెర అధిక మొత్తంలో నరాల నష్టం కలిగిస్తుంది. ఈ సమస్య వల్ల శరీరంలోని నరాలకు సరఫరా చేసే రక్తనాళాలు కూడా దెబ్బతింటాయి. నరాలకు తగినంత ఆక్సిజన్ లభించనప్పుడు. అవి సరిగ్గా పనిచేయవు. చుట్టుపక్కల కణజాలాల నుండి సిరలపై ఎక్కువ ఒత్తిడి ఉన్నప్పుడు, సిరలు ఎండిపోవడం జరగవచ్చు. శరీరంలోని అనేక భాగాలలోని నరాలు కుదించబడి చేతులు లేదా పాదాలను ప్రభావితం చేస్తాయి. దీనివల్ల జలదరింపు, తిమ్మిరి లేదా నొప్పి వస్తుంది.కిడ్నీ ఫెయిల్యూర్ కిడ్నీలు శరీరానికి అనుగుణంగా సరిగా పనిచేయనప్పుడు కిడ్నీ ఫెయిల్యూర్ వస్తుంది. అధిక రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు మూత్రపిండాల వైఫల్యానికి కారణమవుతాయి. మూత్రపిండాలు సరిగా పనిచేయనప్పుడు, ద్రవం, వ్యర్థ పదార్థాలు శరీరంలో పేరుకుపోతాయి. దీని వలన నరాల దెబ్బతింటుంది. అటువంటి పరిస్థితిలో చేతులు, కాళ్ళలో జలదరింపు సమస్య వస్తుంది.

### పోషకాల గని బెల్లం.. ఇలా తిన్నారంటే తక్షణ శక్తి, రెట్టింపు లాభాలు..



బెల్లం కాల్షియం, మెగ్నీషియం, విటమిన్లతో నిండిన సహజ స్వీటెనర్. ఇది శరీరానికి శక్తినిచ్చి, జీర్ణశక్తిని మెరుగుపరుస్తుంది. రక్తహీనత, ఋతు సమస్యలు, మలబద్ధకం వంటి వాటికి సహాయపడుతుంది. నువ్వులు, పసుపు, నెయ్యి వంటి వాటితో కలిపి తీసుకుంటే రోగనిరోధక శక్తి, జుట్టు ఆరోగ్యం, ఎముకల బలం పెరుగుతాయి. అనేక ఆరోగ్య ప్రయోజనాలతో కూడిన బెల్లం మన పూర్వీకుల గొప్ప కానుక.బెల్లం ఆరోగ్యానికి చాలా మంచిది. తియ్యటి బెల్లంలో కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం వంటి ఖనిజాలతో సమృద్ధిగా లభిస్తాయి. వీటితో పాటు, ఇందులో విటమిన్లు బి-కాంప్లెక్స్, సి, డి2, ఇ పుష్కలంగా ఉంటాయి. కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం, బి-కాంప్లెక్స్, విటమిన్లు సి, డి2, ఇ లతో సమృద్ధిగా ఉంటుంది. దీన్ని తరచుగా తినడం వల్ల శరీరానికి చాలా మేలు జరుగుతుంది. ఇవి శరీరానికి త్వరగా శక్తిని అందించడంలో సహాయపడతాయి. జీర్ణ సమస్యలు, మలబద్ధకం, ఋతు నొప్పులు, రక్తహీనతకు పూర్వీకులు దీనిని ఉపయోగించారు. బెల్లం రక్తహీనత సమస్యను తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. రెట్టింపు ప్రయోజనాల కోసం బెల్లంను కొన్ని పదార్థాలతో కలిపి తీసుకోవచ్చని నిపుణులు అంటున్నారు.నువ్వులు, బెల్లం కలిపి తీసుకోవడం వల్ల దగ్గు, జలుబు, జ్వరం సమస్యలు తగ్గుతాయి. పప్పు ధాన్యాలతో కలిపి తినడం వల్ల శరీర శక్తి పెరుగుతుంది. ఆకలిని అదుపులో ఉంచుతుంది. పసుపుతో కలిపి తింటే రోగనిరోధక శక్తి పెరుగుతుంది. మెంతుల పొడితో కలిపి తీసుకుంటే, శరీరంలో జ్వరం, మంట తగ్గుతుంది. మెంతులతో కలిపి తింటే.. ఇది జుట్టును ఆరోగ్యంగా ఉంచి బూడిద జుట్టును నివారించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.

# జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు.. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఎన్నికలు సాధ్యమేనా?



**మొన్న కేంద్ర హోం శాఖామాత్యులు అమిత్ షా లోక్‌సభలో ఒక బిల్లును ప్రవేశ పెట్టారు. అదే జమ్మూకశ్మీర్ రీ-ఆర్గనైజేషన్ బిల్లు. నరేంద్ర మోదీ ప్రభుత్వం 2019లో రాజ్యాంగంలో 370 ప్రకరణం రద్దుచేసి దాని కింద పొందుపరిచిన జమ్మూకశ్మీర్ రాష్ట్రానికి ఉన్న ప్రత్యేక హోదాను తొలగించింది. ఆ సందర్భంగా ఆ రాష్ట్రాన్ని జమ్మూకశ్మీర్, లద్దాఖ్ అని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించిన విషయం తెలిసిందే. అప్పటినుంచి ఆ ప్రాంతాలు లెఫ్టినెంట్ గవర్నర్ పరిపాలనలో ఉన్నాయి. ఆ తర్వాత అక్కడ ప్రజాస్వామ్య ప్రక్రియను పునరుద్ధరించే దిశగా మొన్న రీ-ఆర్గనైజేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అంటే అక్కడ చట్టసభలను ఏర్పాటు చేయాలని ఆ బిల్లు ఉద్దేశం. అది హర్షణీయమైన చర్యగానే చూడాలి. అయితే ఆ బిల్లులో పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)లో కూడా ఎన్నికలు జరపాలన్న అంశాన్ని చేర్చడం చర్చనీయాంశమైంది.**

ఇక్కడ క్లుప్తంగా చరిత్ర గురించి చెప్పాలి. మనకు బ్రిటిష్ వారు స్వాతంత్ర్యం ప్రకటించినప్పుడు రాజవంశీకుల అధీనంలో ఉన్న సంస్థానాల విషయం ఏమీ తేల్చకుండా వారి ఇష్టానికి వదిలేసింది. అంటే ఈ సంస్థానాలు స్వతంత్రంగా ఉండవచ్చు లేదా భారత్‌లో కానీ పాకిస్థాన్‌లో కానీ చేరవచ్చు. ఉదాహరణకు హైదరాబాద్ కేంద్రంగా ఉన్న నిజాం పాకిస్థాన్‌లో చేరాలనుకున్నాడు. అది చారిత్రక సత్యం. అలాగే జమ్మూకశ్మీర్ అనేది మహారాజ హరిసింగ్ ఆధీనంలో ఉన్నది స్వాతంత్ర్యం వచ్చేనాటికి. హరిసింగ్ స్వతంత్రంగానే ఉంటాను గానీ ఏ దేశంలోనూ చేరను అని తీర్మానించుకున్నారు. అయితే అక్కడ ముస్లింలు ఎక్కువగా ఉన్న ప్రాంతాలు తిరుగుబాటు చేశాయి హరిసింగ్‌కు వ్యతిరేకంగా. అప్పుడు ఆయన భారత ప్రభుత్వ సహాయాన్ని అర్థించాడు. భారత ప్రభుత్వం సహాయం కావాలంటే ఆయనను భారతదేశంలో చేరమని ప్రతిపాదించింది అప్పటి ప్రభుత్వం.

ఆ సూచన మేరకు హరిసింగ్ భారతదేశ సార్వభౌమత్వాన్ని అంగీకరిస్తూ ఒక ఒప్పందం చేసుకున్నారు. ఆ ఒప్పందం ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, సమాచారం వంటి అంశాల మీద అధికారాలు భారత ప్రభుత్వానికి బదలాయించడం జరిగింది. అయితే ఆ రాష్ట్రానికి ఒక ప్రత్యేక స్థానాన్నిచ్చింది భారత ప్రభుత్వం. అక్కడ ఆ రాష్ట్రానికి చెందని భారతీయులు ఆస్తి కొనుగోలు చేసే అవకాశం లేదు. వారికొక రాజ్యాంగం, ఒక జెండా గట్రా ఉండేలా చేసింది ఆ ఒప్పందం కిందనే. క్రమేపీ జమ్మూకశ్మీర్ భారత భూ భాగంలో విడదీయరాని విధంగా కలిసిపోయింది. అయితే మహారాజు హరిసింగ్ మీద జరిగిన తిరుగుబాటు సందర్భంగా జమ్మూకశ్మీర్‌లోని కొంత భూ భాగం పాకిస్థాన్ ఆక్రమణలోకి వెళ్లింది. అదే ప్రస్తుతం పాక్ ఆక్రమిత కశ్మీర్‌గా గుర్తింపు పొందిన ప్రాంతం. ఇది పాకిస్థాన్ ఆధీనంలో ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. కానీ, మనం మాత్రం అది భారత భూ భాగమే అని అంటున్నాం.

పాక్ ఆక్రమిత కశ్మీర్, భారత ఆధీనంలోని కశ్మీర్ భూ భాగాల మధ్య ఉన్నదాన్ని వాస్తవ ఆధీన రేఖగా పిలుస్తారు. ఆ వాస్తవ ఆధీనరేఖ దాటి మనం అటు వెళ్లం, వాళ్లు ఇటు రారు. ఆ రేఖను దాటి అవతలికి వెళ్లి పాకిస్థాన్ సైన్యానికి బందీగా చిక్కిన అభినందన్ వర్ధమాన్ అనే భారత వాయుసేన పైలెట్ పేరు నేడు ఎంతమందికి గుర్తుందో కానీ, ఆనాడు దేశం అంతా కూడా వర్ధమాన్ సురక్షితంగా స్వదేశం రావాలని ప్రార్థించారు. మన ప్రార్థనలు ఫలించి ఆయన క్షేమంగా తిరిగివచ్చారు. మళ్లీ చెక్కుచెదరని, మొక్కవోని స్థయిర్యంతో ఆయన వాయుసేన విధుల్లో చేరారు. యావత్ దేశం హమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్నది. ఈ రేఖకు అటూ ఇటు ఇరుసైన్యాలు మోహరించి ఉంటాయి.


కేంద్రం పార్లమెంటులో ప్రవేశపెట్టిన బిల్లు ప్రకారం.. జమ్మూకశ్మీర్‌కు అసెంబ్లీ సీట్ల పునర్విభజనతో పాటు, పాక్ ఆక్రమిత కశ్మీర్ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించారు. అది భారత భూభాగమే కావున అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామని కేంద్రం అంటున్నది. మన ఆధీనంలో లేని ప్రాంతంలో మనం ఎలా ఎన్నికలు జరుపుతామనేదే ఇప్పుడు చర్చనీయాంశమైంది. కొద్దిరోజుల్లో పార్లమెంటుకు ఎన్నికలు జరుగనున్న తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం పాక్ ఆక్రమిత కశ్మీర్లో ఎన్నికలు జరుపుతామని పార్లమెంటులో ప్రకటించటం ఇరుదేశాల మధ్య కొత్త వివాదాన్ని లేవనెత్తే ప్రయత్నంగా చూస్తున్నారు విశ్లేషకులు. మనకు హక్కున్నప్పటికీ మన ఆధీనంలో లేని దాన్ని తిరిగి పొందాలంటే దౌర్జన్యంగా లాక్కోవాలి. అలా చేస్తే అవతలి వారు ఊరుకోరు కదా? అందువల్లనే తగాదాలు వస్తుంటాయి. రెండు సైన్యాల మధ్య తగాదా అంటే యుద్ధమే అనుకోవాలి కదా! అణ్వాయుధాలు కలిగి యుద్ధం చేసిన చరిత్ర ఉన్న ఇరుదేశాల మధ్య ఘర్షణ అంటే అది రెండువైపులా అలజడి, ఆందోళన కలిగించే అంశం అనటంలో సందేహం లేదు.

పాక్ ఆక్రమిత కశ్మీర్ మహారాజు హరిసింగ్ రాజ్యంలోని అంతర్భాగమే. అది తిరుగుబాటు ద్వారా పాకిస్థాన్ ఆధీనంలో ఉందిగానీ హరిసింగ్‌తో జరిగిన ఒప్పందం ప్రకారం ఆ ప్రాంతం మనదే అన్నది మన వాదన. వాదన ఎలా ఉన్నప్పటికీ వాస్తవంగా అది మన ఆధీనంలో లేదు. ప్రతిపాదిత అసెంబ్లీలో ఆ ప్రాంతానికి కూడా కొన్ని సీట్లు కేటాయించటం వరకు సరే. ఆ ప్రాంతం మనది కాబట్టి అక్కడ కొన్ని సీట్లు కేటాయించటం సమంజసమే. అట్లా చెయ్యకపోతే దానిమీద మనం హక్కును వదులుకున్నట్టుగానే భావించే ప్రమాదం ఉన్నది. కశ్మీర్‌లో ఎన్నికలు జరిగినా, ఆ సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌కు కేటాయించిన సీట్లు అలాగే ఖాళీగా ఉంటాయి. అత్తారింటికి దారేదిలో సునందకు చెందిన షేర్లూ కుర్చీ అలాగే ఎవరూ కూర్చోకుండా ఖాళీగా ఉంచినట్టు. ఏదో ఒకరోజు తిరిగి రాకపోతుందా అన్న ఆశ ఉంది అక్కడ. మనం కూడా సెంటిమెంటల్‌గా ఆ సీట్లను ఖాళీగా ఉంచటం వరకు ఓకే. మనది కాబట్టి మన ఆధీనంలో లేకపోయినా అక్కడికి పోయి ఎన్నికలు జరుపుతామనుకోవటంలో సెంటిమెంటల్ అంశం కాస్తా మెంటల్ అంశంగా మారి లేనిపోని అనర్థాలకు దారితీసే ప్రమాదం ఉన్న విషయాన్ని మనం మరువరాదు!

ఎందుకంటే పాకిస్థాన్ ఆధీనంలో ఉన్న భూ భాగంలో మనం ఏ విధంగా ఎన్నికలు జరుపుతాం?ఆ భూమి మనదే అనటం ఒక ఎత్తు. అక్కడికి పోవాలనుకోవటం మరో ఎత్తు. అక్కడికి పోయే అవకాశం లేకపోయినా అక్కడ కూడా ఎన్నికలు జరుపుతామనటం ఉత్తర కుమార ప్రగల్భాలు అనుకోవాలి. ప్రగల్భాలతో సరిపెడితే సరే. అంతవరకూ ఏ ఇబ్బంది లేదు. కానీ పార్లమెంటుకు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సమయానికి ప్రభుత్వానికి సాధించామని చెప్పుకోవటానికి ఏ అంశమూ లేక ఏదో చేశామని చూయించుకోవటానికి ఏదైనా సాహసానికి దిగితే అది ఇరుదేశాల మధ్య తీవ్ర సమస్యగా పరిణమించే ప్రమాదం ఉన్నది. ఇదే విజ్ఞులను, విశ్లేషకులను, పరిశీలకులను భయపెడుతున్నది.

అంతర్గత విషయాలను విదేశీ వ్యవహారాలు ప్రభావితం చెయ్యటమనేది ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు కొత్తేమీ కాదు. 1971లో పాకిస్థాన్ యుద్ధం చేసి బంగ్లాదేశ్ ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన తర్వాత మన పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో ఆ సంఘటన ప్రభావం చాలా ఉన్నది. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీని అపరకాళితో పోల్చింది యావత్ భారతదేశం. నేటి బీజేపీ ప్రభుత్వానికి ఇప్పటిదాకా అంశం ఏదీ లేదు ప్రజలకు చూయించుకోవటానికి.

బీజేపీకి ఉన్న అంశాలన్నీ అనుత్పాదక అంశాలే. అయోధ్యలో మందిర నిర్మాణం కానీ, నూతన పార్లమెంటు భవన నిర్మాణం కానీ, 370 అధికరణం రద్దు గానీ, చంద్రయాన్-3 విజయం కానీ ప్రజల జీవితాన్ని ప్రభావితం చేసే ఉత్పాదక అంశాలు కావు. భావోద్వేగ అంశాలే కానీ, దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచామని చెప్పుకోవటానికి పనికొచ్చే అంశాలు కాదు. అటువంటి సందర్భాల్లో భావోద్వేగాలు రెచ్చగొట్టే చర్యలకు పాల్పడే అవకాశం ఉన్న అంశం ఇది. అందుకే ప్రజాభిప్రాయం స్థిరంగా నిలిచి ప్రభుత్వ ఆలోచనకు బ్రేకు వేసేదిగా ఉండాలి. ఇరు దేశాల మధ్య ఇప్పుడున్న సమస్యలు చాలు. కొత్త సమస్యలు అవసరం లేదు. రెండువైపులా ప్రజలు శాంతినే కోరుకుంటున్నారు. అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాల్లో నివసించే భారతీయులు, పాకిస్థానీయులు ఎంతో స్నేహపూర్వకంగా ఉంటారు. ఇద్దరి మధ్య సంబంధ



# రెండో గొంతు

మనదైనది ఏదో వ్యక్తం చేయడానికి మనదైన భాష ఒకటి ఉండాలనుకుంటాం. కానీ భాష చిత్రమైంది. ఒక్కోసారి అనుకున్న మాట వెంటనే తట్టదు. ఇంకో సందర్భంలో ఆ ఒక్కమాటకు పది మాటలు కనబడి గందరగోళ పరుస్తాయి. రెండు సందర్భాల్లోనూ మనిషి మూగ కావడం గమనార్హం. ఇదంతా భాష సమస్య కాదేమోబీ మన లోపలి భావానికి అనుగుణంగా భాష మనల్ని ఇలా ఒంటరిగా మాట తోడులేకుండా నిలబెట్టే స్థితిని కల్పిస్తుందేమో! భావం అనేది చాలా సంక్లిష్టమైంది కదా మరి! దాన్ని భాషలోకి తేవాలని అనుకున్నప్పుడు, ఎంతో తెలుసు అనుకున్నది కూడా, ఏ కొసను అందుకోవాలో తెలియక తికమక పరుస్తుంది. ఒక తేనెతుట్టె ఏదో లోపల కదిలినట్టయి గందరగోళం తలెత్తుతుంది. అనుకున్న వ్యక్తీకరణ గాడి తప్పుతుంది. భావాన్ని వ్యక్తపరచడానికి ఏ భాష అయితే కావాలో అదే అవరోధంగా మారడం తమాషా కదా! మరి దానికేమిటి దారి? సంజ్ఞలైతే పనికిరావు. కాబట్టి మళ్లీ భాషే దిక్కు. పోనీ, ఇంకేదో భాష అయితే? అందులో మనకు అంతగా ప్రవేశం లేనిదైతే? ఒక్కోమాటా వాక్యంగా పేర్చుకునేదైతే? నిజంగా అలా రాయడం సాధ్యమా? ప్రపంచ సాహిత్యంలో పేరెన్నికగన్న కొందరు రచయితలు 'తమది కాని' భాషలో సాహిత్యం సృజించారు. 1978లో బేస్‌బాల్ గేమ్ చూస్తున్నప్పుడు, ఆటగాడు బంతిని బలంగా కొట్టిన బ్యాట్ శబ్దం టోక్యో శివార్లలోని 'జింగు' స్టేడియం మొత్తం ప్రతిధ్వనించిన ఒకానొక క్షణాన ఇరవైల్లో ఉన్న హరూకీ మురకామీకి ఉన్నట్టుండి తానూ రాయగలనని అనిపించింది. ఆ క్షణం ఆయనలో ఏదో ఎల్లలు లేని సృజనావేశం తన్నుకొచ్చింది. దాన్ని అలాగే పోనీయకుండా కొన్ని నెలలు శ్రమించి, రాత్రుళ్లు కుస్తీపట్టి జపనీస్ భాషలో మొదటి నవల రాయడానికి ప్రయత్నించాడు. అంతా అయ్యాక చదివితే ఆయనకే నచ్చలేదు. దీనికి కారణం %--% తన మాతృభాషలో 'పశువుల కొట్టంలో పశువులు క్రిక్కిరిసినట్టుగా' ఆలోచనలు రొద పెట్టడమే! దీనివల్ల ఉక్కిరిబిక్కిరికి లోనయ్యాడు. 'ఒకరి భావాలను అలవోకగా ఒక క్రమంలో పెట్టడం గురించి మాట్లాడటం సులభమేగానీ, అలా చేయడం అంత సులభం కాదు. బొత్తిగా అప్పుడే రాయడం మొదలుపెట్టిన నా లాంటివాడికి అది మరింత కష్టం. కొత్తగా మళ్లీ ప్రారంభించడానికి, నేను చేయాల్సివచ్చిన మొదటి పని నా రాతప్రతుల కుప్పనూ, ఫౌంటెన్ పెన్ నూ వదిలించుకోవడం! అవి నా ముందు ఉన్నంతసేపూ నేనేదో 'సాహిత్యం' లాంటిదాన్ని రాస్తున్నట్టనిపించింది. వాటి స్థానంలోకి నా పాత అలవెటీ టైప్‌రైటర్‌ను అల్మారా లోంచి తెచ్చాను. తర్వాత, ఒక ప్రయోగం లాగా, నా నవల ప్రారంభాన్ని ఇంగ్లీష్‌లో రాయాలని నిర్ణయించుకున్నాను. ఎటూ ఏదైనా కొత్తగా ప్రయత్నించాలనుకున్నప్పుడు ఇలా ఎందుకు చేయకూడదనిపించింది?' అంటూ మురకామీ తాను తన జపనీస్‌ను కాదని ఆంగ్లంలో రాయడానికి పూనుకోవాల్సి వచ్చిన నేపథ్యం చెబుతాడు. అయితే, ఆంగ్లం ఆయనకేమీ మంచినీళ్ల ప్రాయం కాదు. ఈ భాష పరిమితి వల్ల సంక్లిష్ట వాక్యాలు రాయడం కుదరదు. ఆ ఉన్న కొద్దిపాటి పదసంపద, వ్యాకరణాలనే ప్రతిభావంతంగా ఉపయోగించుకోవాలి. 'మై కిచెన్ టేబుల్ ఫిక్షన్ ' ధోరణిగా వర్ణించే ఆయన రచనలు అలా మొదలయ్యాయి. ఈ ధోరణిలో వచ్చిన 'హియర్ ద విండ్ సింగ్' నవలిక మురకామీని అమాంతం పైకి ఎత్తేసింది. కృత్యాదిలోనే మురకామీ అవస్థ పడ్డాడు. కానీ ఝుంపా లాహిరిది ఇంకో కథ. లండన్ లో పుట్టి, అమెరికాలో పెరిగిన భారత(బాంగ్లా) సంతతి ఝుంపా 'ఇంటర్‌ప్రిటర్ ఆఫ్ మాలడీస్' నవలకు 'పులిట్జర్' గెలుచుకుంది. 'నేమ్‌సేక్'తో మరింత పేరొచ్చింది. ఉన్నట్టుండి తన నలభై ఐదేళ్ల వయసులో ఇటాలియన్ లో రాయాలని నిర్ణయించుకుంది. కొత్త భాషలో రాయడంలో ఒక స్వేచ్ఛ ఉంది అంటారామె. 'పర్ఫెక్టుగా ఉండనక్కరలేని స్వేచ్ఛ'. న్యూయార్క్‌లో కొన్ని ఇటాలియన్ పాఠాలు విన్న అనుభవం ఉంది. కానీ ఆ భాష కోసమే 2015లో ఆమె కుటుంబంతో సహా రోమ్‌కు వెళ్లి, కొన్నేళ్లు ఉండివచ్చింది. తర్వాత మూడు పుస్తకాలు ఇటాలియన్ లో వెలువరించింది. తర్వాత అవి ఆంగ్లంలోకి వచ్చాయి. సహజంగానే ఇటాలియన్ లో రాయడమేంటని చాలామందే ఆమెను ప్రశ్నించారు. ఒక్కొక్క పదం, వాక్యం ద్వారా వ్యక్తీకరణను కూడగట్టుకొని కొత్త లోకపు ద్వారంలోకి ప్రవేశించినట్టుగా అనుభూతి చెందానంటుంది. పాత, కొత్త ప్రపంచాల మధ్య అదొక సవాలు కూడా! 'ఇటాలియన్ భాష నా జీవితాన్నేమీ మార్చలేదుబీ అది నాకు రెండో జీవితాన్ని ఇచ్చిందిబీ మరో అదనపు జీవితం'. తన అసంబద్ధ రచన 'వెయిటింగ్ ఫర్ గోడో' ద్వారా ఖ్యాతినొందిన శామ్యూల్ బెకెట్ పుట్టుకతో ఐరిష్‌వాడు అయినప్పటికీ ఫ్రెంచ్‌ను తన రచనాభాషగా ఎంచుకున్నాడు. దానికి ఆయన చెప్పిన కారణాలు సాధారణంగా రచయితలు కోరుకునే లక్షణాలకు పూర్తి విరుద్ధమైనవి. తన మాతృభాషకు దూరం కావడం అనేది, ఒక ముసుగును చించుకోవడంతో సమానంగా చూశాడు. ఫ్రెంచ్‌లో (పరాయి భాష) మాత్రమే ఒక శైలి లేకుండా రాయడం సాధ్యమవుతుందన్నాడు. అలాగైతేనే తనకు తగిన వనరులు లేకుండా పోతాయన్నాడు. అందువల్లేనేమో, ఆయన ప్రసిద్ధ 'మినిమలిస్ట్' రచయిత కాగలిగాడు. వేర్వేరు కారణాల వల్ల తమ మాతృభాషలకు దూరమైన రచయితలు ఎందరో ఉన్నారు. పరిస్థితులు వారికి అలాంటి పరీక్ష పెట్టాయి. ఆ వేదన ఇక్కడ అప్రస్తుతం. కానీ భాష అనేదాన్ని ఒక అవరోధంగా పెట్టుకుని రాయాలనుకోవడం దానికదే ఒక సవాలు. ప్రాణవాయువును మరీ ఎక్కువగా పీల్చకుండా పొదుపు[illegible]వాడుకుంటూ బతికే యోగసాధన లాంటిది అది.

# రైలు ప్రయాణం మెరుగుపడేదెప్పుడు?




**సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ.**

**భారతీయ ఆర్థికవ్యవస్థకు రైల్వే విభాగం జీవనాడి వంటిది. ఏటా రైలు ప్రయాణికుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ దానికి తగ్గట్టుగా మౌలిక సదుపాయాల కల్పన పెరగటం లేదు. ప్రతి రోజూ లక్షలాది మంది ప్రయాణికులు తమ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. మెట్రో నగరాల్లో రైల్వే బ్రిడ్జిలు రద్దీగా ఉండి ప్లాట్‌ఫాం మొదలు నుంచి చివరి వరకు చేరుకునేందుకు కనీసం 15 నిమిషాలు పడుతున్నది. రద్దీ సమయాల్లో లిఫ్టులు, ఎస్కలేటర్లు పనిచేయక పోవడం నిత్యకృత్యం.**

సామాన్య ప్రజలు ప్రయాణించే ప్యాసింజర్ రైళ్లను రద్దుచేయడం, ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అన్ రిజర్వ్‌డ్ బోగీల సంఖ్య తక్కువగా ఉండటం వల్ల స్లీపర్ క్లోచ్‌లలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. బోగీలలో కెపాసిటీకి మించిన ప్రయాణికులు ఉండటం వలన టాయిలెట్ ఉపయోగం ఎక్కువ. మూత్రశాలల్లో నీరు లేకపోవడం, భరించలేని దుర్వాసన వెదజల్లుతున్నదని ప్రయాణికులు వాపోతుండటం గమనార్హం. బోగీల్లో అపరిశుభ్రత ప్రయాణికుల ఆరోగ్య సమస్యలకు కారణమవుతున్నది. ఒకే రైలును పేరు మార్చి వివిధ రూట్లలో తిప్పడం వల్ల బోగీలను, టాయ్ లెట్లను శుభ్రపరచడం, బెర్తులు, సీట్లు, చెడపోయిన నల్లాలు, పైపుల మరమ్మతు చేసే సమయం కూడా ఉండటం లేదని అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. ఒక్కోసారి ఎటువంటి ముందస్తు సూచనలు తెలపకుండా ప్యాసింజర్ రైళ్లు రద్దుచేయడం లేదా ఎక్స్‌ప్రెస్ రైళ్ల గమ్యం తగ్గించడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఈ వారంలో మిగ్‌జాం తుఫాన్ వల్ల రైళ్లు రద్దుచేశారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో రద్దుచేయడం మంచిదే, కానీ, తుపాన్ ప్రభావం లేని ఖాజీపేట, విజయవాడ జంక్షన్ల మధ్య ప్రతిరోజు నడిచే ప్యాసింజర్ రైళ్లను రద్దు చేయడం వల్ల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. అయినా కేంద్రంలోని పాలకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. వారు కేవలం హామీలు, గ్యారంటీలకు పరిమితమయ్యారు. రైల్వేలు ప్రజల సొమ్ముతో నిర్మించినవి. అందుబాటు ధరల్లో సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ప్రజల వద్ద వసూలు చేసిన పన్నులు ద్వారా వచ్చిన సొమ్ముతో ప్రయాణికుల సౌకర్యాలు మెరుగుపరచాలి. వయో వృద్ధులకు గతంలో ఇచ్చిన రాయతీలు పునరుద్ధరించాలి. కేంద్ర ప్రభుత్వం అతి తక్కువ ఖర్చుతో చంద్రయాన్‌కు రాకెట్ పంపినప్పుడు అంతకన్నా తక్కువ ఖర్చుతో రైళ్ల సంఖ్య పెంచి స్టేషన్లలో మౌలిక సదుపాయాలు, నూతన ప్యాసింజర్ రైళ్లు, బోగీల సంఖ్య పెంచవచ్చు. సుఖవంతమైన, ఎటువంటి అసౌకర్యం లేకుండా పరిశుభ్రమైన రైలు ప్రయాణం చేసినప్పుడే 'స్వచ్ఛ రైల్- స్వచ్ఛ్ భారత్' నినాదానికి

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710